Reg. No. 757.

అభినవసరస్వతి

యనునొక మాసపత్రిక.

అష్టావధాని జనపాటి పట్టాభిరామశాస్త్రిచే
బ్రచురింపఁబడుచున్నది.

జనపాడు.

సంపుటము 16 — 1924 సం॥ సెప్టెంబరు — సంచిక 6.

విషయములు.

౧ పాకీయాంగనాది ప్రశ్నములు - పత్రికాధిపతి.

౨ కొల్లూరు మహాసభలు - పత్రికాధిపతి.

౩ వేదార్థనిర్ణయము - శ్రీ రామచంద్రేంద్ర సరస్వతీ స్వాములవారు.

౪ అస్పృశ్యతానివారణము - మల్లాది రామకృష్ణ చయనులుగారు.

౫ దేవీభాగవత ప్రాశస్త్యము - రేకులపల్లి కృష్ణారెడ్డిగారు.

చందానిర్ణయము సంవత్సరమునకు.

ప్రధానపోషకులకు	రు 25 0 0	సహాయులకు	రు 5 0 0
పోషకులకు	రు 10 0 0	చందాదారులకు	3 0 0

Printed at the Chandrika Press, Guntur.
and published at Janapadu by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry.

చందా దయచేసిన పోషకులు.

౧ గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మునెకొండపూరు
౨ ఎనమండ్రి లక్ష్మీనరసింహముగారు, మర్చెంటు, బెజవాడ
౩ రాజా వెంకటాద్రియప్పారావు, బహదరుగారు, వుయ్యూరుయుస్టేటు
౪ రాజా మంత్రిప్రెగడ వెంకటహనుమంతరావు, రామనరావుగార్లు, ...
౫ తంగెడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు
౬ శ్రీరామయాంబికా పుస్తకభాండాగారము, లక్ష్మీనర్సాపురము

సహాయులు.

౧ వావిళ్ల వెంకటేశ్వరశాస్త్రిగారు, చెన్నపట్టణము
౨ నడింపల్లి నరసింహారావుగారు, జిల్లా రిజిష్ట్రారాఫీసు, గుంటూరు
౩ తాడికొండ వెంకటరామయ్యగారు, యినమడల
౪ బుడంపాటి సుబ్బయ్యగారు, మర్చంట్, కాకినాడ
౫ శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు, తాలూకాదారు, మునగాలపరగణా

చందాదారులు.

౧ పాటిబండ సూర్యనారాయణరావుగారు, ప్లీడరు-గుంటూరు.
౨ భాగవతుల సూర్యనారాయణగారు, కొల్లూరు.
౩ పోతేపెద్ది శ్రీరాములుగారు, కొల్లూరు.
౪ మల్లాది పున్నయ్యగారు, నర్సారావుపేట.
౫ ఏరుగొండ నరసింహారావుగారు, కరణం-కుక్క...

అభినవసరస్వతి

సంపుటము ౧౬ | జానపాడు రక్తాక్షి సం॥ భాద్రపదమాసము. | సంచిక ౬

పాకయాజిగారి ప్రల్లదములు.

చినమాంతాచార్యులవారు జగదుద్ధరణార్థమై యవతరించిరనియు వీరు తమ కల్యాణానందభారతీత్వమును సార్థకపఱచుకొనుటకుఁగా నప్పుడప్పుడు శ్రీముఖము లనుపేర జగత్కల్యాణకరములగు కరపత్రములు ప్రకటింతురనియుఁ పాకయాజిగారొకపరి యీకల్యాణవార్త ప్రకటించిరి. అట్లే శ్రీవారు శ్రీముఖములు ప్రకటించుటకుఁగూడఁ గడంగిరి. కాని యవ్వి జగత్కల్యాణకరములు కాకపోఁగా మీఁదుమిక్కిలి జగత్కలహావృద్ధికరము లగుచున్నయవి. అందు మొదటిశ్రీముఖమును స్వజగద్గురుత్వసామ్రాజ్యపట్టాభిషేకముతోడనే సరిపుచ్చుచు "కలహంకరిష్య" యని పుష్పగిరిపీఠమును స్వాధీనపఱచికొనుటకుఁగాఁ దమగురువులు పెదమాంతాచార్యులవారనుజ్ఞయొసంగినటులఁ బ్రచురించిరి. ఇఁక రెండవశ్రీముఖమునఁ దమ జగదుద్ధరణమునకు ముఖ్యాంగముగా వైదికధర్మపరిషత్తును స్థాపింతుమనుచుఁ దత్సభ్యులుగానుండుటకుఁ గొందఱఁ బ్రోత్సాహపఱచి లౌకికకార్యనిధుల నియమించి యేమోచేసి తుదకుఁ బుష్పగిరిపీఠదుస్థితియనుపేరఁ బ్రకృతపుష్పగిరిపీఠాధిపతులఁ దెగఁదిట్టుటతోనుపసంహరించిరి. ఇందువలననే వీరి వైదిక ధర్మపరిషత్తునకు సభ్యులుగాఁ జేరినవారు క్రమముగాఁ దత్సభ్యత్వమును వదలుకొనుచున్నవారు. మూఁడవశ్రీముఖ మంతయు వెనుకటిపుష్పగిరి పీఠాధిపతులగు నభినవోద్దండశంకర భారతీస్వాములవారి యాకస్మికనిర్యాణము యొక్క

విచారణయుఁ బ్రకృతపుష్పగిరిపీఠాధిపతితదర్థాధికారిప్రముఖుల నిందయు నైయున్నది. అందే ప్రకృతపుష్పగిరిపీఠాధిపతులఁ దొలఁగించి యాస్థానమున స్వశిష్యులగు పరానందభారతుల (తల్లావఝ్ఝుల గంగాధరశాస్త్రిగారి) నధిష్ఠింపింతుమని ప్రకటించియున్నవారు. నాలవ శ్రీముఖము ముల్లోకములకుఁ దెలియునట్లు కావింపఁబడిన భయంకరమగు ప్రతిజ్ఞ. ఈప్రతిజ్ఞలోని ముఖ్యాంశము తమ ప్రల్లదములకుఁ బ్రత్యుత్తరమీక మిన్నకున్నకతంబునఁ బుష్పగిరిపీఠాధిపతులను దన్మంత్రులను దదనుచరులను బహిష్కరింతుమనుట. పా॥ జిగారు సూచించినజగత్కల్యాణకరములగు చినమూంతాచార్యుల శ్రీముఖనామకకరపత్రము లివ్వి. ఇది యిట్లగునుగాక. వీరుతృతీయశ్రీముఖమునఁజేసిన పుష్పగిరిపీఠాధిప నిర్యాణవిచారణలో "శేషంరాజు కేకలే ప్రథమగణ్యములై స్వాములవారి దుర్మరణమును లోకమున వెల్లడి చేసినవి. శేషంరాజు తనకు స్మృతితప్పునంతలో గురవరాజు చాలామార్లుపొడవగా చూచినట్లునుఆతీరునపొడుచుచుండగా P. W. 3 తోటపల్లియల్లమందయ్య చూచినట్లును దెలియవచ్చుచున్నది" యనియుదాహరించియున్నవారు. ఆ శేషంరాజు పొదిలిమేజస్ట్రేటుగారియెదుటనిచ్చిన సాక్ష్య మీ వక్ష్యమాణవిధముగానున్నది.

"గంటయైనతరువాత స్వామివారికి పంకావేయుటకు వచ్చినాను...నేను పంకా వేయుటకు పోయినప్పుడు స్వామివారు నిద్రపోతుండినారు. నేను పంకావేస్తుండినతర్వాత అరగంటకు కోర్టుయెదుటవుండే పాళెం గుర్వరాజు వచ్చినాడు. వచ్చి స్వాములవారిని...బాకుతీసుకొని పొడిచినాడు...నేనుపోయి...గుర్వరాజును...నారెండుచేతులను అతని చంకలోనుంచి వీపుమీదకు పొయ్యేటట్టు కరుచుకున్నాను. అప్పుడు నన్ను బాకుతో వీపుమీద పొడిచినాడు...స్వామివారిని పొడిచినవెంటనే "చంపెరా" అని అరచినారు. నన్నుపొడిచినతర్వాత సమీపంలో

నుండిన గచ్చుతొట్టివద్దకు వచ్చినాను. "గుర్వారాజు స్వామివారిని చంపినా" డని అర్చినాను. అక్కడపడుకున్నయల్ల (మంద)య్యపంకామనిషి సుబ్బయ్య లేచి దగ్గరకువచ్చినారు. అంతట నాకు కండ్లు బ్రిమలుకప్పి రెండడుగులు తడికెయివతలికివచ్చి పడిపోయినాను. తర్వాత 10 నిమిషములకు నాకు స్మృహవచ్చినది. నాకు వల్లు తెలిసినపుడు పోష్టుమేష్టరు యింటివద్దనుంచి తిరిగి స్వాములవారితావునకు వచ్చినాను. నేనువచ్చేటప్పటికి ప్రా 1 సాక్షిన్నీ (సుబ్బనరసయ్య, దివాను) స్వాములవారితమ్ముళ్ళు యిద్దరునూ యింకా చాలామంది వచ్చివుండినారు...

ఈకేసునందు బాలంరాజు శేషంరాజు P. W 2 యొక్క సాక్ష్యము గ్రిగణ్యమనియును అయథార్థమనితలంచుటకు దగు కారణములు గనుపించవలయును నెల్లూరు సెషన్సుజడ్జిగారు నిశ్చయించియున్నారు. ఇట్లనిచినమాంతాచార్యులవారుగూడఁ దమ మూఁడవశ్రీముఖములోవివరించియుండిరి. యథార్థస్థితియంతయు నిటులుండ "హంతకుడు శ్రీవారి కడకుపోవుచు ముందుగఁ బంఖావిసరుచున్నవానిని వీపున పొడిచి వాడు స్మృతితప్పి పడిపోవగనే శ్రీవారిపై బడెను. అప్పుడు శ్రీవా రెడమ చేతిని దలక్రిందనిడుకొని గాఢనిద్రను గాంచుచుండిరి. హంతకుడు వెళ్లుచునే కంఠముపైఁ గుడివైపున బొడిచి యాకత్తిని కంఠనాళము తెగువరకుఁ జీల్చియున్నాడు....తరువాత దెల్లవారవచ్చునపుడు పీఠచక్రము(పరివారము)లో నెవ్వరో యచటికివెళ్లి వారిస్థితికని యరువ నందరు చేరినట్లు మేమువినినవార్త" యని విమర్శకాగ్రేసరులగు పా॥ జిగారు వ్రాయుచున్నారు. అంతటనూరకున్న నీయన కిల్లే తెలిసినదికాఁబోలునని యుపేక్షింపవచ్చునుగాని పైన "యిది సత్యమనుటకు సంశయములే"దని తనగొంతు దానే నొక్కుకొన్నవాఁడు. వీరువినఁబట్టియా యేమి సత్యమనుటకు సంశయములేకపోవుట ? "ఈదినము తెల్లవారుజామున షుమారు 2½ గంటలకాలమపుడు గ్రామములో పెద్దగలభా జరిగినది.

అంతట నేనులేచి బజారుకు వచ్చేవరకు శ్రీపుష్పగిరిస్వాములవారిని ఎవరో పొడిచినారుఅని వాడుక తెలిసి నేనున్నూ కరణమున్నూ యింకా కొంతమందిమి వెళ్లేవరకు వారి గొంతుమీదనున్నూ రెక్కమీదనున్నూ కత్తితో పొడిచిన గాయములవల్ల రక్తముకారుతు స్మృతితప్పి పడిపోయియున్నా"రనుతర్లుపాటు విలేజిమున్సిభు మొదటరిపోర్టువలన నేమి శేషంరాజు సాక్ష్యమువలననేమి పుష్పగిరిస్వాములవారి నిర్వాణోత్తరక్షణమునసే పెద్ద కలకలముజరిగినట్లు విస్పష్టముగాఁ దెలియుచుండఁ బాకయాజిగారు పైవిధమున వేఱుగా వ్రాయుట యెందుచేతనైయుండవచ్చునో విచారింపవలసియున్నది. "తామునింగినది గంగ, తావలచినది రంభ" యనుసామ్యమున స్వశ్రుతంబున సత్యత్వభ్రాంతి పడెననుకొందమన్నను "నిట్లుండ సిద్ధిబొందినస్వాములవారి దివాంజి గారగు సుబ్బనరసయ్యగారు రాత్రి రెండున్నరఘంటలకే స్వాములవారు పరున్నచోట గలభాసాగినదనియుఁ దామచటికిఁ బోయ్యేవరకు శ్రీవారు వంటినిండ గాయములుతగిలి రక్తప్రవాహమైయుండినను జీవించియుండిరనియు స్వామీ! తామిట్లయితిరి, పీఠముగతియేమని యడుగ శ్రీవారు గింజుపల్లి చక్రయ్యగారిని బీఠమునకు నియమించితిమని చెప్పి ప్రాణములువిడిచిరనియు...సాక్షి వాఙ్మూలమిచ్చియున్నారు. ఔరా! ఇంతకంటె సత్యేతరప్రసంగమేమున్నది?" యని శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరిసంస్థాన ప్రధానామాత్యులగు సుబ్బనరసయ్యగారి సాక్ష్యమును బూర్వపక్షమొనరించుచున్నవారు. సత్యేతరములన్నియుఁదాను వ్రాసికొనుచు నితరుల సాక్ష్యములను వ్యాసములను విమర్శింపఁగడంగుట యెందులకైయుండవచ్చును? అజ్ఞానముచేతనని యనుకొనుటకు వీర లక్కడక్కడ వ్రాయు"ఢంకామీద దెబ్బవేసి చాటించవచ్చును. అది సూర్యచంద్రులకు గమనముంపగా లభించదు. ఆవ్యాజ్యము ప్రథమపాదములోఁ బరిష్కారమగునో కాదో" మొదలగు వికత్థన

ములు బాధించుచున్నవి. కాఁబట్టి యీ వ్రాఁతకు హేతువు పండితంమన్యత. కాదు కాదు, సర్వజ్ఞంమన్యత. సర్వజ్ఞంమన్యుఁడు తప్ప నన్యుఁడిట్టు లెట్టిధట్టులమీఁదికిం గత్తిగట్టఁడు. "అల్పవిద్యో మహాగర్వీ" యను సూక్తి కిక్కడ మిక్కిలిసార్థక్యము.

అభినవసరస్వతి నామమును బట్టిచూడఁ బ్రాఁబలుకులసతికిఁ బరమవిరోధినియని బోధపడుచున్నదఁట. ఎవరికి? ఈయన కొక్కనికి. ఎప్పుడు? ఇప్పుడే. మొదటఁ జందాదారుఁడుగా నుండునప్పటికిని దరువాత సహాయుఁడుగా నుండునప్పటికిని నటుతరువాతఁదన రజస్వలా వివాహఖండన,వర్ణవ్యవస్థల నిందుఁబ్రచురింపనిచ్చునప్పటికిని నిన్నఁగాక మొన్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి యుపన్యాసము విమర్శించిన పై సుపాంగి యుత్తరమువ్రాయునప్పటికిని నిట్లుబోధపడలేదుగాని చినమాంతాచార్యస్వాములవారు మాదేశగురువులు కారనియుఁ బుష్పగిరిపీఠాధిపతులఁ దిట్టఁగూడదనియు వ్రాసినందులకుఁ బాకయాజిగారికి నేఁటి కిట్లు బోధపడినది. వీరి నిర్వచనముప్రకార మభినవమంతయుఁ బ్రాచీనమునకు విరోధియనుట లోక మెఱుంగవలసియున్నది. తండ్రి ప్రాచీనుఁడు, కొడు కభినవుఁడు. తల్లి ప్రాచీనురాలు, బిడ్డ యభినవ. మగఁడు ప్రాచీనుఁడు, పెండ్ల మభినవ. గురువు ప్రాచీనుఁడు, శిష్యుఁ డభినవుఁడు. ఈయభినవులందఱుం బ్రాచీనులకు విరోధులైననాఁడు నా యభినవసరస్వతియుఁ బ్రాఁబలుకులసతియగు ప్రాచీనసరస్వతికి విరోధినియయ్యెడిని. ఇన్ని నిర్వచనములు చేయుటకుఁ దలఁపడిన యీయన తనయొక్కయుఁ దనపత్రికయొక్కయు నామముల నెట్లునిర్వచింపఁగలఁడో విచారించుట తప్పనిపనియైనది. ఈయన తల్లిగర్భమునుండి భూమిమీఁదఁ బడుటతోనే దశ్శరభాయని బొబ్బ పెట్టుటవలనఁగాఁబోలుఁ దండ్రి వీరభద్రనామమును విధించెను. దశ్శరభలతోడనే పత్రికలకు వ్యాసాలువ్రాయుటకును లెక్చరులు

చెప్పుటకును నలవాటుపడిన యీయన కనధానిశాస్త్రాది పౌరుష నామము లెవ్వియు ఘటిల్లమి వైశ్వదేవమొనరించి తద్వైశ్వదేవపరు లెవ్వరును వహించుకొనని పాకయాజిత్వముం దగిలించుకొనియెను. అప్పటినుండియే యీయన పిండప్రదానమునకుఁ గడంగుట. పిండ ప్రదానము లింగధారిమతవిరుద్ధము. లింగధారణము పిండప్రదాతృ విరుద్ధము. ఇట్లు పరస్పరవిరుద్ధధర్మముల కాశ్రయుఁడై పాకయాజియను ప్రథకుమాత్రము పాత్రుండు గాఁగలిగెను. లింగధారులు మృతులను లింగాంగులుగానే ఖననముచేయుదురు. ఈనయమఁ గ్రుష్ణంబడి మృతిఁజెందిన సుతునిలింగము ద్రెంపివేసి యగ్నిదగ్ధుం జేసినందులకు స్వమతస్థులునుబూర్తిగాఁ బరిత్యజించిరి. అధర్మములతోఁపా టిక్కాల మున కడియు నంతగా ననుష్ఠింపఁబడకయున్నను వైశ్వదేవము గృహ స్థమాత్రు లెల్లరు నిత్యము నాచరింపవలసినకర్మము. అట్లుకొంద ఱాచరించుచు నున్నవారు. ఇయ్యది స్మార్తకర్మముమాత్రమే, ఆధా నముదగ్గరనుండి శ్రౌతకర్మములు. అట్టి యాధానాగ్నిష్టోమాది శ్రౌత కర్మములొనరించువారికిఁ దత్కర్మమధ్యముననే హవిర్యాజి యజ్వాది దీక్షానామములు విధింపఁబడియెడి. అప్పటినుండి వారి నట్లు పిలిచితీర వలయును. అట్లు పిలువఁబడుచు నున్నవారు. అభివాదనకాలముల యందుఁగూడ వార లాజన్మసిద్ధనామముల కా హవిర్యాజి యజ్వ నామముల జోడించి "యజ్ఞదత్తహవిర్యాజిశర్మా యజ్ఞదత్తయజ్వ శర్మా"యని చెప్పితీరవలయును. అట్టి దీక్షితులగు లక్ష్మణసోమయాజి ప్రభృతులకుఁగూడ యజ్వాది దీక్షానామములు జోడించివ్రాయఁ జేయరాని యీయన విధినియతముగామిని వైశ్వదేవపరులు సాధార ణముగా నుపయోగించుకొనని పాకయాజిబిరుదము దగిలించు కొనుట కేవలము దంభార్థమేయని ప్రాజ్ఞు లెఱుంగలేక యుండలేదు.

కాని చండాలాదులచేఁగూడ సర్వస్వాతంత్ర్యము కోరఁబడు

నిక్కాలమున నెవరే పేర వ్యవహరింపఁబడిన నెవరికిఁబట్టినది? విషయమునుమాత్రమే విమర్శించి విరమింపక నాపత్రికయొక్కయు నాయొక్కయు వ్యక్తుల విమర్శించి పా॥ జిగారు నన్నుఁగూడ నిట్టి వ్యక్తివిమర్శమునకు దింపిరి. నావిమర్శ మెంతమృదుశైలి నుండునది పీఠసంగ్రహచరిత్రవిమర్శనము చదువుచున్నవారు తెలిసికొనుచునే యున్నారు. అస్త్రము ప్రత్యస్త్రముచేఁగాక యన్యథా యుపసంహృతము కానేరదు. కనుక వీరి పాకయాజిత్వము నిట్లు పరిశీలింపవలసివచ్చినది. ఈ నామము నిదివఱకే కవిరాజ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు "పాచకః పాకయాజీతి కథ్యతేత్ర మహానసే, యాజీ యజత ఇత్యాహుర్యాజనం చేహ పాచన" మని పతితపాషండపాకయాజి పరాభవమున నిర్వచించియుండిరి. నిర్వచించుటయేకాక "పాషండః పాకయాజీ చేత్పతితః పతతి ధ్రువం, కుంభీపాకే నిజైస్సార్థం బాంధవై ర్బంధసంయుతః" యని కుక్కుటాటువైద్యములో ఫలశ్రుతిగూడ వ్రాసియుండిరి. న్యాయదీపికచేసిన యీతన్నామనిర్వచన మింకను బాగుగానున్నది; కాని పాపమెందు కిప్పటి కింతతో విడుతము. ఇంతట నూరకుండక మరల బదులు వ్రాసిననాఁడు చూచుకొందము. ఇఁక నీయనపత్రికకు శ్రుతిధర్మసంజీవనీత్వ మెట్లుసార్థక మయ్యెడినో చూడవలయును. శ్రుతు లపౌరుషేయములనియు ననాదులనియు ననశ్వరములనియుఁ బాకయాజిగారే తెగవ్రాయుచున్నారు. అట్టి శ్రుతిధర్మములనే ముందు చావఁగొట్టిరి. చావనివానిని వీరిపత్రిక బ్రతికించుటెట్లు? తండ్రి శ్రుతిధర్మసంహారకుఁడు, బిడ్డ శ్రుతిధర్మసంజీవని. శ్రుతిధర్మములు మృతమైనఁగదా యీబిడ మరలఁ బ్రదికించుట! ఇఁక నెట్లు శ్రుతిధర్మసంజీవనీత్వ మన్వర్థమయ్యెడు? కనుకఁ దండ్రితోఁ బాటిదియు శ్రుతిధర్మనిర్మూలినియనుటకే తగియున్నయది. ఈయన దురభిమానమే యీపత్రిక కిట్టిపేరు పెట్టించి యపార్థం జేసినది. అట్లుకాక శాంతచిత్తముతో నిజముగా

లోకులకు శ్రుతిధర్మములు బోధింపఁదలఁచినవాఁడేయైన శ్రుతిధర్మ బోధినియను పేరు లేకపోయినదా? ఈ లోకైకపండితంమన్యున కది చాలినది కాదు. వట్టి శ్రుతిధర్మముల బోధించితినేని యందఱిలో నేను నొక్కఁడుండనగుదునుగాన సంజీవనియను పేరిడి నశించిన శ్రుతిధర్మముల సకల నుద్ధరించెనన్న లోకోత్తరఖ్యాతి నార్జింపవలయునన్న యత్యాశచే నీపేరు పెట్టియున్నవాఁడు.

అట్లు పెట్టి పత్రిక యారంభించుటలోనే యాజన్మసిద్ధములగు దర్శరభలు మానక నీ ఆలాపములాడుచు జగదుద్ధరణార్థ మవతరించితినన్న దురభిమానముతో నన్ని మతములవారిని దెగఁదిట్ట మొదలిడుటయుఁ గొన్ని పత్రికలును గొందఱు విమతస్థులును బ్రతిఘటించిరి. ప్రథమముననే వీరిపత్రిక యొక్కయు వీరియొక్కయు భావిపరిణామమును గనిపెట్టి త్రికాలవిదులగు రామకృష్ణయజ్వానులు కొన్ని వ్యాసములు వ్రాయించియిచ్చిరి కాని నూత్నములైన దురాచారముల ఖండింతుననుచు వీర లాడు వీరాలాపములకు భ్రమించియు స్నేహదోషమునను వానిని బ్రచురింపక మీఁదుమిక్కిలి కనఁబడినప్పుడెల్ల నాపత్రికమీఁద నభిప్రాయముండని పీడించు పీడపడ లేక మోమోటముతో సదభిప్రాయమే యిచ్చి ప్రోత్సాహపఱచితిని. ఒక్క నేనే భ్రమింపలేదు. బుద్ధిశాలులగు నెనమండ్ర లక్ష్మీనరసింహముగారు, పెద్దిభట్ల వీరయ్యగారు, శిష్ట్లా వెంకటకృష్ణయ్యగారు మున్నగు పెద్దమనుష్యులును మంచి పోషకులుగను సహాయులుగను జందాదారులుగను నుండి ప్రోత్సాహకులైరి. మఱికొందఱు విద్వత్ప్రముఖులును నిట్లయైరి. నిజముగా నీయన శ్రుతిధర్మములనే బోధించువాఁడైనను నూత్నదురాచారముల ఖండించువాఁడైనను వ్రాఁత శ్రుతికటువగుట నందఱికిని క్రమముగా వెగటు పుట్టించెను. అంతతోఁబోక మహాత్ములను బండితులనుగూడఁ బడఁదిట్టనారంభించెను, ఇది బాగుగా లేదని యనేకులు చెప్పిరి.

శ్రుతిధర్మములనఁగా బూతులేనాయని లోకు లనఁగఁజొచ్చిరి. కావున వీరి శ్రుతిధర్మసంజీవని యన్వర్థ మెటులయ్యెడినో దోషజ్ఞు లరయుదురుగాక. సూదిపోయినదని సోదెకుఁబోతేఁ బ్రాతలంకులు బయటఁబడుట యెఱుంగక స్వా॥ జీగారు నా యభినవసరస్వతికి నామనిర్వచనము చేయవచ్చిరి. కానిండు ఇక్కడికే యెక్కుడైనది. మన స్వా॥ జీగారి తరువాతివ్రాఁతలు మఱియొకపరి తిలకింతము.

అభినవసరస్వతి పలుకులుఁ జేఁతలుఁగూడఁ బ్రాఁబలుకులసతికిఁ బరమవిరోధినియగుట బోధించుచున్నవఁట. సామాన్యస్త్రీలనుగూర్చియే చేయరాని నీచప్రసంగములను యతీశ్వరుల సతీమతల్లినిగూర్చి యీయది కావించుటయే యందులకు నిదర్శనమఁట. యతీశ్వరులెవ్వరనినఁ గల్యాణానంద భారతీమహాంతాచార్యమహాస్వాములవారు. వారి సతీమతల్లి యెవరు? నీచప్రసంగము లేవి? యనియడుగుదురేని చెప్పెదవినుఁడు, ఈచినమహాంతాచార్యస్వాములవారు పూర్వాశ్రమమునగంటి కామేశ్వరరావుగారను ద్రావిడబ్రాహ్మణులు. వీరు రజస్వలయైన భార్య నింకను గలియకముందు వ్యాధిపీడితులై మరణమునుశంకించుచు నమలాపురమునందుండియున్న పెదమహాంతాచార్యులవారి సన్నిధికిఁ జనుట తటస్థించుటయు బి.యే. క్లాసువరకు సంస్కృతముతో నింగ్లీషుచదివి బుద్ధిమంతులుగాఁ గనఁబడు వీరు తమపీఠమున కధిపతులైన బాగుగానుండునని యూహించి యందులకుఁ బురికొల్పిరి. అటుపైఁ బీఠాధిపత్యమునుబొంది జగద్గురువులై యాచారవ్యవహారములపట్ల నందఱిపైన నధికారమును జూపుచు నాజ్ఞ సాఁగింపుకొనవచ్చునన్న తలంపుతోఁ జప్పున నందులకురరీకరించిరఁట. ఈవిషయమై కల్యాణానందభారతీస్వాములవారు తమ రెండవశ్రీముఖముద్వారమునఁ "బుష్పగిరిపీఠము నాక్రమించుకొనియున్న గింజుపల్లి చక్రియ్యయను పరివ్రాజకబ్రువుని...దొలగించి ... భారతీసాంప్రదాయపు పరమహంసపరివ్రాజకాచార్యుని నియమింప

నిశ్చయము చేయడమైనదిగావున...గృహస్థులు ... తమతమ యభిప్రాయములను...చైత్రబహుళఅమావాశ్య...లోపున శ్రీపీఠ సన్నిధికి పంపించవలయునని శాసింపుచున్నార"మని ప్రచురించుటయు గుంటూరుప్రముఖానేకగ్రామములనుండి యనేక చతుర్వర్ణజనులు స్వాభిప్రాయములం దెలియంబఱచుటలోం గొందఱు "వ్యక్తురాలైన భార్యను విడచుట యెంతదోషమో...మీరే తెలిసికొందురుగాక. భార్య రజస్వల అయిన కాలమందు భర్త దగ్గరయుండనియెడల భ్రూణహత్యాదిదోషములు చెందునని శాస్త్రములు వక్కాణించుటవలన తత్ఫలము గురువులకు జెందునా శిష్యులకు జెందునా? "యదహరేవవిరజేత్ తదహరేవ ప్రవ్రజేత్" అను శ్రుతివచనము ఆధారమైన విరక్తికలిగినవెంటనే బ్రహ్మచర్యాశ్రమమునుంచి యత్యాశ్రమమును తీసుకొనవలసినదని శ్రుతిచెప్పినది బాగుగనేయున్నది. కాని పీఠాధిపత్యపుకోరికతో యత్యాశ్రమమును గృహస్థాశ్రమములోనుంచి పొందినవారికి పైశ్రుతి అన్వయించదుగదా! మీరు యత్యాశ్రమము జెంది పీఠాధిపత్యమును వహించుటకు పూర్వమే ధరించిన చిత్రవస్త్రాంబరాదులును తాంబూలచర్వణాదులును మీకు ప్రాపంచికవిషయమందు ఎట్టివిరక్తికలదో సాటింపుచున్నవి" యని యుదాహరించిరి. అట్లే నేనును "ఋష్మవతియై గర్భాదానమున కువ్విళ్ళూరుచున్న పాణిగృహీతిని బరితాపానలమునం బడవైచి పీఠాధ్యక్షత కాశించి పరివ్రాజకులైరి" యని వ్రాసియుంటిని, ఇదివ్రృత్తినివేదనముకాని నీచప్రసంగముకాదు. పాకయాజిగారి కట్లు తోంచినది. ఋతుస్నాతయగు తననాతిని వదలుట భ్రూణహత్యాపాదకమనియుం జిత్రవస్త్రాంబర ధారణ తాంబూలచర్వణాదులు వీరిప్రాపంచికవిషయవిరక్తి వెల్లడించుచున్నవనియు వ్రాసిన మట్టిపూడిప్రముఖగ్రామవాస్తవ్యుల నందఱిని విడిచి నాది నీచప్రసంగమనుటకుం బాకయాజిగారి భీరుత్వమే కారణముగాని వేఱుగాదు. ఇన్నిగ్రామములవా

రిట్లువ్రాసియుండ నిందఱిని నొక్కొక్కపింఛమును నొక్కచెంపదెబ్బ తోడనే విడిచి నాకును లక్ష్మణసోమయాజిగారికిని లక్ష్మీనారాయణ శాస్త్రిగారికిమాత్రమే యధికసన్మానమొనర్చుట పాకయాజిగారి భీరుతం దెల్లముచేయుచున్నయది. ఇంతమందికి నీసన్మానమే జరిపిన నెక్కుడఁగనఁబడిన నక్కుడఁ బ్రతిబహుమానము జరుగునని భయపడిన వారు. కానిండు ఇప్పటి కిందులకుఁదగిన బహుమానముతోడనే తృప్తిపఱచుచుఁ బ్రకృత మనుసరింతము. నాది నీచప్రసంగమో కాదో యదియట్లుంచుదము. అట్లుచేయుటకుఁగల హేతువు నాకు వైరాగ్యము తెలియమియనియుఁ గాముకుఁడననియుఁ దత్కాముకత్వ వ్యంజకము నేను మరల గార్హస్థ్యమును స్వీకరించుటయనియు నాక్షేపించిరి. నేను గార్హస్థ్యమవలంబించుటకుఁగల కారణమును మ త్ప్రథమభార్యావియోగానంతరమునవ్రాసిన యీక్రిందిపద్యమే వెల్లడించెదు.

సీ॥ సంతతికొఱకెకా యింతి చండాలంపు
ద్రావకంబులనెల్లఁ ద్రావవలసె,
సంతతికొఱకెకా సతి తనయిలువీడి
యొరులపంచలలోన నొదుగవలసె,
సంతతికొఱకెకా చంద్రాస్య నాతోడఁ
దీర్ఘసంసేవనకై తిరుగవలసె,
సంతతికొఱకెకా సఖి కన్నశిలకెల్ల
భక్తిఁ బ్రణాచారపడఁగవలసె,
గీ॥ సంతతిగుఱించియేకదా చారుహాస
యిల్లు నొళ్ళును గుల్లగావింపవలసె,
సంతతిగుఱించి యింతగా శ్రాంతయయ్యుఁ
జింతదీఱకె యీకాంత యంతమొందె,

ఇట్లు సంతానముకొఱకు మరలవివాహముచేసికొనుట నా యొక్కనితలనే వ్రాయలేదు. అనేకు లిట్లుచేసికొని వంశములు నిలుపుకొనియున్నారు. వైరాగ్యమున్నది లేనిది యీయన నాలోదూరి యిప్పుడు తెలిసికొనవలసిన యవసరమేమి? అదియు నప్పుడే వెల్లడించి తిని. చూడుడు

చం॥ కుదురఁగలేదుగానిమది గొప్పవిరాగమునాకు నాకిఁయర్
గుదిరియేయున్న సంస్కృతిని గోరక తాపసుఁడౌటె యుత్తమం,
బది యెడఁగూడనప్పుడు కులాంగనతోడ సుఖించు చింతను
న్నదియెదో యింత యర్థులకు నర్పణఁజేసి భుజించుటర్హమా,
ఆ॥ ఇటు స్వతంత్రవృత్తి నెంతయు సుఖవృత్తి
మనుటయొప్పుఁగాని మనుజునకును
విధవపోలె నొకరివేశ్మంబునం దింత
గతుకుటయును నొక్కబ్రతుకె తలఁప,

"చేతోభువ శ్చాపలతాప్రసంగే కావా కథా మానుషలోక భాజాం" మహామహులగు బ్రహ్మరుద్రేంద్రాదులకు సహితము వదలఁదరముకాని సంసారవ్యామోహము నేను విడువలేకపోవుట వింతగాదు. శ్లో॥ బలవా నింద్రియగ్రామో విద్వాంస మపి కర్షతి॥ ఇంద్రియములు దుర్జయములు. కావునఁ గామక్రోధాదుల జంయిపక యే లోకవంచనమునకై సన్యసించి స్త్రీలోలురై తదాశ్రమగౌరవ మును జెడఁగొట్టుటకంటెనపుత్రకులు మరల గృహస్థమార్గమవలంబించు ట మహాదోషముకాదు. నష్టసంతానుఁడనని పాకయాజిగారే వ్రాసిరి. అట్లువ్రాయుచు "దైవగతి కెవ రేమిచేయఁగలరని" యంతమాత్రము తోనే విడిచినాఁడు. తనకును మొన్న మొన్ననే ముప్పదియేండ్లకొడుకు మృత్యువశుఁడగుట నీవిషయమున నింతసహనము కుదిరినది. లేకున్న మామాంతాచార్యులను దిట్టఁబట్టియే యిట్లులయ్యెనని తిట్టుడివాఁడు.

కొల్లూరు మతసభలు.

శ్రీశ్రీ జగద్గురు పుష్పగిరిస్వాములవారు గుంటూరుజిల్లా తెనాలి తాలూకా కొల్లూరుగ్రామమునఁ జాతుర్మాస్యదీక్ష చేయుచున్నటుల శ్రావణమాసపత్రికయందు మాపాఠకులు తెలిసికొనియున్నవారలు. అయ్యూరఁ గొందఱు కమ్మవారు "చతుర్వర్ణజనులలో మే మెవ్వరము గుదుమో శాస్త్రప్రకారము విమర్శించి నిర్ధారణచేయవలసిన"దని శ్రీ స్వాములవారి సన్నిధిని విజ్ఞాపన పత్రమును సమర్పించుకొనిరి. కొందఱికిఁ బూర్వమున క్షత్రియులమై యేకారణముచేతనో స్వవర్ణోచిత కర్మానుష్ఠానానాచరణంబున శూద్రప్రాయులమైతిమను ననుమానమొకటి కలుగుటయుఁ దత్పరిత్యక్తకర్మానుష్ఠానమున స్వక్షత్రియత్వమును బునస్థాపనచేసికొందమని యుపనయన వేదాధ్యయనాదుల కుపక్రమించిరి. కొందఱికిట్టియనుమానము కలుగమి యథాపూర్వంబుగ శూద్రులుగానే వ్యవహరించుకొనుచుండిరి. ప్రకృత మావిజ్ఞాపనపత్రమర్పించుకొనినవారు పనయనాదిక్షత్రియవర్ణోచితకర్మానుష్ఠానమునదిగుటకుఁగాని యథాపూర్వముగా శూద్రులుగానే యుండుటకుఁగాని రెంటికినిదోఁపక దేశగురువులైన శ్రీపుష్పగిరి పీఠాధిపులవలనఁ దేల్చుకొనుటకుఁగా నిట్లు విజ్ఞాపనచేసికొనిరి. ఆవిజ్ఞాపనపత్రికతోపాటు జయార్థప్రకాశికలోని ప్రచ్ఛన్నరాజకులనిర్ణయమను భాగమును గమ్మవారిచరిత్రమును విమర్శించి యటుపై మాసిద్ధాంతము చేయువలసినదని శ్రీస్వాములవారి కర్పించుకొనిరి. అందు మొదటిగ్రంథము జి.యస్.బి సరస్వతియను నొకయతిచేతను రెండవది కొల్లూరుగ్రామవాసియగు సూర్యదేవర రాఘవయ్యచౌదరిగారిచేతను వ్రాయఁబడినవి. అంత శ్రీస్వాములవారు ప్రకృతాంశమును విమర్శించుటకుఁగా నీ శ్రావణ బ ౨ స్థిరవాసరమును వాయిదావిధించిరి.

ఆనాఁటికి నేతద్విమర్శనసమీక్షణకుతూహలముచేఁ బలుదిక్కులనుండి పలుమంది పండితులును పామరులును జనుదెంచిరి. కమ్మవారును ననేకగ్రామములనుండి యనేకులు వచ్చిరి. ౮ దినములు సభలుజరిగెను. ప్రత్యహము నీసభలలో రెండుమూఁడు వేలమందిజనులు సమావేశమగుచువచ్చిరి. ఉభయపక్షములనుండియు వాదోపవాదములు నడచెను. కాని యిదమిత్థమని నిర్ణయింపఁదగిన ప్రమాణములింకను బర్యాప్తములుగామిని మఱియొకవాయిదా విధింపఁబడియెను. అట్టిదివసము తరువాత నిర్ణయింపఁబడియెడి. ప్రజాపరిపాలనమునఁ బ్రభువులకున్నంత యధికారము వర్ణాశ్రమధర్మవ్యవస్థాపనమునఁ బీఠాధిపతులకుఁ గలిగియున్నది. ప్రభువులుంబోలెఁ బీఠాధిపతులును వ్యవహారములను బ్రతినిధులద్వారమునఁ బరిష్కరింతురు. కావునఁ దత్పుష్పగిరిసంస్థాన ప్రధానామాత్యులగు బోయలకుంట్ల సుబ్బనరసయ్యగారు సభను సమకూర్చిరి. విద్యాపీఠపక్షమున వివదించుటకాస్థానవిద్వద్గ్రగణ్యులును దర్కాలంకారవేదాంతాద్యనేకశాస్త్రజ్ఞులును నగు మల్లాది రామకృష్ణచయనులవారిని నియమించిరి. అర్జీదారుల పక్షమున దుగ్గిరాల రాఘవచంద్రచౌదరిగారును సూర్యదేవర రాఘవయ్యచౌదరిగారును బారిష్టరు త్రిపురనేని రామస్వామిచౌదరిగారును జి॥ యస్॥ బి॥ సరస్వతిగారును జనుదెంచిరి.

గుణకర్మములచేతనే వర్ణవిభాగ మేర్పడుననియుఁ గొందఱుక్షత్రియులు తొల్లి రాజ్యలోభముచే దూరదేశములకుఁబోయి శ్రౌతస్మార్తకర్మబాహ్యతచే రానురాను శూద్రప్రాయులైరనియు నీసంగతి పురాణములవలనఁ దెలియుచున్నదనియుఁ "గూర్మపదధాతి" యని వేదములో వాడఁబడియున్న కూర్మశబ్దభవమే కమ్మశబ్దమనియు రసపీఠ్యేంద్రరాజరాజన్య క్షత్రియబలవన్నాయక భూపతివర్మరాట్శబ్దములు కూర్మశబ్దమునకుఁ బర్యాయపదములు కావునఁ గూర్మకులావతంసులైన

సూర్యవంశక్షత్రియులే కమ్మ కాఁపు వెలమ రెడ్డివారుగాఁ బ్రకృతము పరిగణింపఁబడుచున్నారనియు వీ రుపయోగించుకొను చౌదరి ప్రముఖ శబ్దములు చక్రధారిప్రముఖశబ్దభవములనియుఁ బూర్వోక్తప్రకార మాపద్ధర్మమువలనఁ బ్రచ్ఛన్నరూపులై యుండుటచే యుధిష్ఠిరాదుల కుంబోలె వీరికిం బ్రాయశ్చిత్తవిధి యనవసరముగానఁ జిరపరిత్యక్తోపనయనాదికర్మమార్గులని వ్రాత్యులలోఁ జేర్పక జందెములు వేసి క్షత్రియులఁగా వ్యవహరించుచుఁ దదర్హ వేదోదితకర్మము లాచరించుచు నర్హగౌరవ మీయవచ్చుననియు నొకవేళఁ బ్రాయశ్చిత్తవిధి కావలయునన్నను నథర్వణవేదోక్తప్రకార మాచరించుకొని క్షత్రియోచిత యజ్ఞోపవీతాదుల ధరించి మేము క్షత్రియులమని చెప్పుకొనుట కీకమ్మకాఁపువెలమరెడ్డితెగలవారి కేయభ్యంతరము లేదనియు శివాజీమహారాజుగూడఁ గూర్మశబ్దాగత కుంబీసంఘమునకుఁ జేరినవాఁడనియు నాయన నలువదియవయేట యజ్ఞోపవీతధారణఁజేసి క్షత్రియుఁడయ్యెననియు నిట్టిసంగతులకెల్లఁ గొమర్రాజు లక్ష్మణరావుగారు చిలుకూరు వీరభద్రరావుగారు మున్నగువారు వ్రాసియుంచిన చరిత్రలు ప్రమాణములనియు నిట్లు కొన్ని శాసనములుకూడ నున్నవనియుఁ గమ్మయున్నగు పై తెగలవారికి శూద్రవర్ణోచిత సేవాధర్మము లేక క్షత్రియవర్ణార్హ బలపౌరుషాదులే ప్రకృతము గానవచ్చుచున్నవనియు నిదఃపూర్వ మీ తెగలవా రనేకులు రాజ్యములు చేసియుండిరనియు వర్తమానమునఁగూడ జమిందారు లనేకులు వీరలేయనియుఁ గాకతీయాదు లందఱును క్షత్రియులనియుఁ దత్తద్వంశజులే వీరనియు నమరావత్యాది పుణ్యస్థలస్థ శాసనములలో వెంకటాద్రినాయఁడు లోనగు ప్రభువులకు భరద్వాజాదిగోత్రములు వాడఁబడియున్నవి కాన వీరందఱును క్షత్రియులనుటకుఁగాని తద్వంశజులగు కమ్మకాఁపు లిప్పుడాగోత్రములు పెట్టుకొనుటకుఁగాని యెట్టియభ్యంతరమును లేదనియుఁ

దొల్లి కొందఱు క్షత్రియులును గొందఱు వైశ్యులును బ్రాహ్మణులైనట్లు పురాతనగాథలవలనఁ దెలియవచ్చుటం జేసి గుణకర్మములచే జాతిమాఱుననుటకు సంశయము లేదనియుఁ గమ్మకూర్మశబ్దభవమైనట్లే వెలమ క్షత్రియార్హ వర్మశబ్దభవమును బలిజ బలవచ్ఛబ్దభవమును నైయున్నవనియు గ్రంథములన్నియు ననుకూలములై యున్నను బ్రాహ్మణులు పక్షపాతులై వేదోదిత కర్మములు చేయింపక బ్రాహ్మణేతరుల నణఁగఁద్రొక్కిరనియు. శంకరాచార్యులకుఁ బూర్వము వైదికమతము లేదనియుఁ గమ్మవారివాదము. ఇట్టివే మఱికొన్నియు నున్నవి.

జాతి పుట్టుకచేతనే యేర్పడునుగాని గుణకర్మములచే మాఱదనియుఁ "కూర్మపదధాత్రి" యను శ్రుతికిఁ జయనమను క్రతువులోఁ గూర్మమును బూడిచిపెట్టి యాపైఁ నాహవనీయాగ్ని స్థాపింపవలసినదని యర్థముగాన నాకూర్మమునకును బ్రస్తుతాంశమునకును సంబంధము లేదనియుఁ గూర్మము విష్ణ్వవతారమగుటవలనఁ దద్భక్తు లనేకులాపేరు పెట్టుకొందురుగావునఁ దాదృశనామధారి ప్రభువంశజులకుఁ గూర్మకులావతంసబిరుదముండుట కభ్యంతరము లేదనియుఁ బ్రవాళ సముద్రాది శబ్దములనుండి పగడము సంద్రము మున్నగు శబ్దములుం బోలెఁ దద్భవములు శాస్త్రప్రకారము మాఱవలెఁగాని యిచ్ఛవచ్చినట్లు మార్చుకొన వలనుపడదు. కనుకఁ గమ్మ కూర్మశబ్దభవము కానేరదనియుఁ గమ్మశబ్దముకన్నఁ గురమ కుమ్మరశబ్దములు కూర్మశబ్దమునకు దగ్గరగానున్నవనియు నిట్లే రసవీర్యాదిశబ్దములకును గూర్మశబ్దమునకును సంబంధము గానరాదనియు బలవద్వర్మరాట్చక్రధారిశబ్దములవలనఁ బుట్టినట్లు చెప్పంబడెడి బలిజె వెలమ రెడ్డి చౌదరిశబ్దములుకూడ నిట్టివేయనియుఁ గమ్మ బలిజె వెలమ రెడ్డి తెగలవారు బ్రహ్మపాదోద్భవులగు సచ్ఛూద్రులేకాని కర్మభ్రష్టులైన క్షత్రియులు కారనియుఁ జిలుకూరు వీరభద్రరాయప్రభృతుల యాంధ్రచరిత్రాదులు

కొందఱిచే విమృశ్యమానములే కావున క్షత్రియంమన్యులు స్వవాదోపయోగార్థము గ్రహించెడి యందలి సంగతులు ప్రమాణములు కాజాలవనియుఁ బురాతన శాసనములు ప్రమాణములే కాని యందలి శ్లోకముల వీరు సరిగా సమన్వయించుట లేదనియుఁ దదర్థము వీరి కనుకూలము కాదనియుఁ బుళిందనిషాద (కోయబోయ) ప్రముఖులయందు వ్యభిచరించుటం జేసి క్షత్రియత్వము సాధించుటకు వీరు కనఁబఱచు బలపౌరుషాదు లసద్ధేతువు లనియుఁ గాకతీయాదులు క్షత్రియులు కారనియు నైనను వీరు తద్వంశజులు కారనియు నిప్పటికి ౫౦౦ యేండ్లనాటి యప్పయ్యదీక్షితులకుఁ ౧౧ వ తరము వారగు నాధునికులు తాత్కాలిక వెంకటగిర్యాది ప్రభువులిచ్చిన క్షేత్రములంబోలెఁ దత్పారంపరాగత సర్వంసహాధ్యక్షతాదికములును దద్బిరుదములును వీరికి లేకుండుటయే యందులకు నిదర్శనములనియు శాసనములలోని భారద్వాజాదిగోత్రవిశిష్ట కమ్మపదవాచ్యులు కరణకమ్మలు బడగలనాటి కమ్మలు మున్నగు బ్రాహ్మణశాఖలవారే కాని యీకమ్మవారు కారనియు సమరానత్యాది శాసనములఁ జక్కఁగాఁ బరిశీలించినఁగాని నిజము తెలదనియు నొకవేళ వెంకటాద్రినాయఁడు మున్నగు ప్రభువుల కా భారద్వాజాదిగోత్రము లుండినను క్షత్రియవైశ్యులతోపాటు శూద్రులును బురోహితబ్రాహ్మణగోత్రములు ధరింపవలయునని ధర్మశాస్త్రముల ననుసరించి యైయుండవలెననియుఁ గొందఱు క్షత్రియులు పూర్వము బ్రాహ్మణులైనను నయ్యది యత్యంతతపస్సాధితమగుటయే కాక యుగాంతరీయమగుట నప్రస్తుతమనియు శ్రుతిస్మృతిపురాణేతిహాసాదుల నమ్మి తదుక్తవిధం బ్రవర్తింతురుకాని బ్రాహ్మణులు పక్షపాతులు కారనియు శంకరాచార్యులనాఁటికి బౌద్ధజైనాది దుర్మతవ్యాప్తి విశేషించి కలిగినను వైదికమతముండియున్నదనియు మండనమిశ్ర భట్టపాదాది మహామహులే యందులకు సాక్షులనియు నిట్లు మఱికొన్నియుఁ బ్రతివాదము.

వారు చెప్పుకొనుచున్నట్లు ధనవంతులై బలపౌరుషాదులు కలిగియున్నవారు వారలు. విమర్శనార్థము ప్రతివాదులైన వీరస్థ

లను దమ్మఖ్యశిష్యులైన బ్రాహ్మణులును గలహాభీరుత్వౌద్ధత్యాభావ విశిష్టులు. అందువలన నీసభలలో వాదులకుఁ బ్రతివాదులు భయపడుచువచ్చిరి. వాదులు ప్రతివిషయమునను బలపౌరుషాదులు ప్రకటించుచువచ్చిరి. స్వపక్షోపన్యాసముల నప్రస్తుతములు వాక్రుచ్చుచునది యనర్హమని చెప్పెడి ప్రతిపక్షులమొఱ లాలకింపకపోయిరి. పరపక్షోపన్యాసకాలమునఁ బలుమారు ప్రశ్నించిరి. ఉపన్యాసకులఁదిరస్కరించిమాటలాడిరి. ఒకరికి గ్రాసనాధిపత్యమిచ్చుట కసమ్మతిఁజూపిరి. అయ్యది పీఠాధిపతుల ధర్మవిచారణసభ. అట్టిసభకుఁ బీఠాధిపతులుగాని తత్ప్రతినిధులుకాని యధ్యక్షులు. అప్రస్తుతములు ప్రశంసించినప్పుడడ్డుపఱచునధికారము ప్రతినిధులకే యుండితీరవలయును. ఉభయవాదులును దదాజ్ఞకు బద్ధులగుట కొప్పుకొనియే సభం బ్రవేశించిరికాని వాదిపక్షమున నానియమము నంతగా నిర్వర్తింపఁబడినట్లు కనుపట్టదు.

అట్లు నిర్వర్తింపకపోవుటయేకాక యప్రస్తుతములు మాటలాడఁగూడదని యాపుటకుఁగా లేచిన యధ్యక్షునిపైననే యనేకు లౌద్ధత్యముంజూపి కూర్చుండఁబెట్టిరి. అట్టిపట్టుల నాసభనుండి యబాధితులమై యిండ్లకెట్టుచేరఁగలమాయను శంక యనవీనులలో ననేకులకుఁ గలుగుచువచ్చెను. ఇట్టి విపచ్ఛంకావహమును భయప్రదమును నగు తత్సభలోఁ గొంతకు పెద్దమనుష్యులు లేకపోలేదు. వారలే లేకున్న ననుమితము యథార్థమగుట కభ్యంతరముండదు. అట్టివారు సూర్యదేవర రాఘవయ్యచౌదరిగారు, త్రిపురనేని రామస్వామిచౌదరిగారు లోనగువారు. వీరు తామునమ్మిన ప్రమాణములనుబట్టి యాత్మపక్షమును బోషించుకొనుట కతిభయంకరముగా వాదించినను బ్రతివాదులఁ బలుచపఱచినను స్వసాంఘికులుచేయు నప్రస్తుతప్రశంసలు చాలవఱకు నివారించుచు ననివార్యమైన యల్లరి జరుగకుండఁ గాపాడిరనుట కించుకంతయు సంశయము లేదు.

సూర్యవంశక్షత్రియులే కమ్మ కాఁపు వెలమ రెడ్డివారుగాఁ బ్రకృతము
పరిగణింపఁబడుచున్నారనియు నీ రుపయోగించుకొను చౌదరి ప్రముఖ
శబ్దములు చక్రిధారిప్రముఖశబ్దభవములనియుఁ బూర్వోక్తప్రకార
మాపద్ధర్మమునలనఁ బ్రచ్ఛన్నరూపులై యుండుటచే యుధిష్ఠిరాదుల
కుంబోలె వీరికిం బ్రాయశ్చిత్తవిధి యనవసరము గానఁ జిరపరిత్యక్తోప
నయనాదికర్మమార్గులని వ్రాత్యులలోఁ జేర్పక జందెములు వేసి
క్షత్రియులఁగా వ్యవహరించుచుఁ దదర్హ వేదోదితకర్మము లాచరిం
చుచు నర్హగౌరవ మీయవచ్చుననియు నొకవేళఁ బ్రాయశ్చిత్తవిధి
కావలయునన్నను నథర్వణవేదోక్తప్రకార మాచరించుకొని క్షత్రి
యోచిత యజ్ఞోపవీతాదుల ధరించి మేము క్షత్రియులమని చెప్పు
కొనుట కీకమ్మకాఁపువెలమరెడ్డితెగలవారి కేయభ్యంతరము లేదనియు
శివాజీమహారాజుగూడఁ గూర్మశబ్దాగత కుంబీసంఘమునకుఁ జేరిన
వాఁడనియు నాయన నలువదియవయేట యజ్ఞోపవీతధారణఁ జేసి
క్షత్రియుఁడయ్యెననియు నిట్టిసంగతులకెల్లఁ గొమర్రాజు లక్ష్మణరావు
గారు చిలుకూరు వీరభద్రరావుగారు మున్నగువారు వ్రాసియుంచిన
చరిత్రలు ప్రమాణములనియు నిట్లు కొన్ని శాసనములుకూడ నున్న
వనియుఁ గమ్మమున్నగు పైతెగలవారికి శూద్రవర్ణోచిత సేవాధర్మము
లేక క్షత్రియవర్ణార్హ బలపౌరుషాదులే ప్రకృతము గానవచ్చుచున్న
వనియు నితఃపూర్వ మీతెగలవా రనేకులు రాజ్యములు చేసియుండిర
నియు వర్తమానమునఁగూడ జమిందారు లనేకులు వీరలేయనియుఁ
గాకతీయాదు లందఱును క్షత్రియులనియుఁ దత్తద్వంశజులే వీరనియు
నమరావత్యాది పుణ్యస్థలస్థ శాసనములలో వెంకటాద్రినాయఁడు
లోనగు ప్రభువులకు భరద్వాజాదిగోత్రములు వాడఁబడియున్నవి కాన
వీరందఱును క్షత్రియులనుటకుఁగాని తద్వంశజులగు కమ్మకాఁపు లిప్పు
డాగోత్రములు పెట్టుకొనుటకుఁగాని యెట్టియభ్యంతరమును లేదనియుఁ

దొల్లి కొందఱు క్షత్రియులును గొందఱు వైశ్యులును బ్రాహ్మణు లైనట్లు పురాతనగాథలవలనఁ దెలియవచ్చుటంజేసి గుణకర్మములచే జాతిమాఱుననుటకు సంశయము లేదనియుఁ గమ్మకూర్మశబ్దభవమైనట్లే వెలమ క్షత్రియార్హ వర్మశబ్దభవమును బలిజ బలనచ్ఛబ్దభవమును నైయున్నవనియు గ్రంథములన్నియు ననుకూలములై యున్నను బ్రాహ్మణులు పక్షపాతులై వేదోదిత కర్మములు చేయింపక బ్రాహ్మణేతరుల నణఁగఁద్రొక్కిరనియు శంకరాచార్యులకుఁ బూర్వము వైదికమతము లేదనియుఁ గమ్మవారివాదము. ఇట్టివే మఱికొన్నియు నున్నవి.

జాతి పుట్టుకచేతనే యేర్పడునుగాని గుణకర్మములచే మాఱదనియుఁ "కూర్మోపదధాతి" యను శ్రుతికిఁ జయనమున క్రతువులోఁ గూర్మమును బూడిచిపెట్టి యాపై నాహవనీయాగ్ని స్థాపింపవలసినదని యర్థముగాన నాకూర్మమునకును బ్రస్తుతాంశమునకును సంబంధము లేదనియుఁ గూర్మము విష్ణ్వవతారమగుటవలనఁ దద్భక్తు లనేకులాపేరు పెట్టుకొందురుగావునఁ దాదృశనామధారి ప్రభువంశజులకుఁ గూర్మకులావతంసబిరుదముండుట కభ్యంతరము లేదనియుఁ బ్రవాళ సముద్రాది శబ్దములనుండి పగడము సంద్రము మున్నగు శబ్దములం బోలెఁ దద్భవములు శాస్త్రప్రకారము మాఱవలెఁగాని యిచ్చవచ్చినట్లు మార్చుకొన వలనుపడదు. కనుకఁ గమ్మ కూర్మశబ్దభవము కానేరదనియుఁ గమ్మశబ్దముకన్నఁ గురమ కుమ్మరశబ్దములు కూర్మశబ్దమునకు దగ్గరగానున్నవనియు నిట్లే రసపీర్యాదిశబ్దములకును గూర్మశబ్దమునకును సంబంధము గానరాదనియు బలవద్వర్మరాట్ఛక్రధారి శబ్దములవలనఁ బుట్టినట్లుచెప్పంబడెడి బలిజె వెలమ రెడ్డి చౌదరిశబ్దములుకూడ నిట్టివేయనియుఁ గమ్మ బలిజె వెలమ రెడ్డి తెగలవారు బ్రహ్మపాదోద్భవులగు సచ్ఛూద్రులేకాని కర్మభ్రష్టులైన క్షత్రియులు కారనియుఁ జిలుకూరు వీరభద్రరాయప్రభృతుల యాంధ్రచరిత్రాదులు

కమ్మవారు క్షత్రియులను వాదములోఁ దత్సాంఘికులే కాక జి॥ యస్॥ బి॥ సరస్వతీస్వాములవారును నేకీభవించియున్న వారు. అందుకొఱకే వీరు నీసభకు వచ్చియుండిరి. వీరు మొదట బ్రాహ్మణులే. పరిశ్రుతము బ్రాహ్మణులు వారిని స్వసంఘములోఁ జేర్చుకొనుటలేదు. యతులైనను వీరు సభకువచ్చినప్పు డితరయతులకుం గొలనుదనాములో వచ్చి గౌరవింపఁ బోవుటకుండు కారణ మేదియయని రాఘవయ్యచౌదరిగారు తెలిసికొందురుగాక. బ్రాహ్మణులు స్వసంఘములోఁ జేర్చుకొనమికిఁగల కారణము తనకుఁ దెలిసియుండియుఁ జౌదరిగా రట్లుప్రశ్నించుట విచారణీయము. కావలయునన్నఁ దద్విషయమున మఱియొక సభచేసి తేల్చుకొనవచ్చును. ఈ జి॥ యస్॥ బి॥ సరస్వతిగారు కమ్మసంఘపక్షమున వాదించుట కెట్లు సభకువచ్చిరో ప్రతివాదిపక్షమునఁగూడ ననేకులు వచ్చియున్న వారు. ఇందఱువాదింపవలసిన యవసరము లేదని రామకృష్ణయ్యగారి నొక్కరినే పీఠాధిపతులు నియమించిరి. కాని మఱియొకరు మాటలాడుదమన్నను గమ్మనాయకు లొప్పుకొనరైరి. మాడభూషి వాదిమత్తేభకంఠీరవ సింహాద్రివప్పళాచార్యులవారు కమ్మవారు సచ్ఛూద్రులే కాని క్షత్రియులు కారని చూపుటకుఁ దగుప్రమాణములఁ దీసికొని వచ్చి యవకాశముకోరినను విశిష్టాద్వైతులవాదమును మే మొప్పుకొనమని రామస్వామిచౌదరిగారు శతథా నిరాకరించిరి. అడుగఁదగిన ప్రశ్నము లనేకము లున్నను గమ్మయువకు లరుణమును బ్రదర్శించు బలపౌరుషాదులే బ్రాహ్మణుల. భయపెట్టెను. ఈవిషయమున మీకింతభయముండుట మీదొంగతనమునే ప్రకటించుచున్నదని రాఘవయ్యచౌదరిగారు పలుమాఱులు కఠినముగాఁ బ్రసంగించిరి కాని యీాత్రియులయల్లరి యసలు లేకుండఁ జేయరైరి.

బ్రహ్మహత్య.

గోకులాష్టమ్యుత్సవమున నీకమ్మయువకులే వచ్చి పీఠాధిపతుల నివేశవేదికపై కెక్కవచ్చుటయు వారిభటు లడ్డగించిన వారిపైఁబడి

కొట్టిరఁట. ఇదియేమియన్యాయమని మందలించుచుం జనుదెంచిన పుష్పగిరిసంస్థానపు దివానుగారిని దత్తోఁల్లూరుగ్రామనివాసులే యైన చెవిటికంటి సుబ్రహ్మణ్యముగారిని నొక్కత్రోపుత్రోసి పడ వైచిరఁట. ఆసుబ్రహ్మణ్యముగారు 60, 70 సం॥ వయస్సుగలవారు. తెనాలిడిస్ట్రిక్టుమున్సిబ్ కోర్టుప్లీడరులుగానుండి మిక్కిలి యశమార్జించి యున్నవారు. గవర్నమెంటువారిచే స్పెషల్ మేజస్ట్రేటుపదవికి నియుక్తులు. కమ్మయువకుల త్రోపున కాఁగలేక వారును దివానుగారును గ్రిందఁబడుటయు వెంటనే గుంపునకు గుంపు మీఁదఁబడి త్రొక్కిరఁట. దివానుగారెట్లో తెప్పరిల్లుకొని ప్రాణములఁగాపాడుకొనిరఁట గాని సుబ్రహ్మణ్యముగారు వృద్ధులగుటవలన లేవంజాలకపోవుటయుఁ బైనఁబడిత్రొక్కి కమ్మయువకులే పాప మాసుబ్రహ్మణ్యంగారిని పర లోకమున కనిచిరఁట. ఇదియు నొకతూత్రమే యైయుండనోపు! అయితే వీర లిట్టిదురుద్దేశముతోడనే వచ్చియుండరు. పెద్దల కీవిషయము పూర్తిగాఁ దెలియదు. అయినను యౌవ్వనమద మట్లుచేయించినది. ఎట్లయిననేమి తుదకు బ్రహ్మహత్య మూటఁగట్టుకొనిరి. ఈసంఘములో నితరవర్ణబాలకులుగూడ నొకరిరువు రుండకపోవరుగాని కింవదంతి మాత్రము కమ్మబాలురపైననే పడినది. దత్సాంఘికులగు పెద్దమనుష్యులకుఁగూడఁ గళంకము తెచ్చినది. ఈవార్తవినిజనులు వేనవేలుతద్గ్రామమునకుఁబరువెత్తిరి. కేసు పెట్టఁజూచిరి. యేమిలాభము? సుబ్రహ్మణ్యముగారు బ్రతుకుదురా? ఇది పెద్దమనుష్యులెఱుఁగుదురా? ఇది యంతయుఁ బిల్లలపని, కావున సుబ్రహ్మణ్యముగారి బంధువులు కేసుచేయుట కియ్యకొనకపోయిరి. అదియే మంచిది. కేసుచేసిన తోడనే ముం దీశవము నాస్పత్రిలకుఁ ద్రిప్పి ఛిన్నభిన్నముచేయవలె. పెద్దసంఘముతో వైరము తెచ్చుకొనవలె. కర్మిష్ఠుఁడైన యాపెద్దమానిసికి విధ్యుక్త దహనసంస్కారముచేయక యధోలోకమునకుఁ బంపుటకంటె వెంటనే యౌర్ధ్వదైహిక మాచరించి యూర్ధ్వలోకమునకుఁ బంపుటయే పరమశ్రేయము.

అస్పృశ్యతానిరూపణము.

[మల్లాది రామకృష్ణశాస్త్రిచయనులుగారు]

24 సం॥ మే 5 వ తారీఖున గోదావరిజిల్లా ఆలమూరులో జరిగిన పండితమహాసభ కధ్యక్షులగు బ్ర॥ కావ్యకంఠం గణపతి శాస్త్రులుగారి యుపన్యాసము నాంధ్రపత్రికలోఁ జదివితిని. అయ్యది గంభీరముగను సారవంతముగను వ్యామోహకముగ నున్నది. ఇదివరకు రాజకీయకక్షులవారు తరుచుగా గీర్వాణభాషాపాండిత్యరహితులును పాశ్చాత్యవాసనావాసితు లగుటం జేసి వర్ణాశ్రమధర్మంబులం బాటింపక నిమ్నజాత్యుద్ధరణమని పేరుపెట్టి యుత్తమజాత్యధఃపతనమునకయి యత్నించుచుండెడివారలు. ఇప్పుడు సంస్కృతభాషావిదులుగూడ నీరికి తోడ్పడుట కడువింతయై కాలవైచిత్ర్యద్యోతకముగా నున్నది. దుర్యోధనుడు శ్రీకృష్ణప్రోక్తమగు నీతిని వినక సభనుండి వెడలినప్పుడు ఆసభలోని రాజులందరు దుర్యోధనునితోఁ గూడ సభనుండి వెడలిపోయిరి. అప్పుడు భీష్మాచార్యులు శ్రీకృష్ణభగవానులతో శ్లో॥ కాలపక్వమిదం మన్యే సర్వక్షత్రం జనార్దన। సర్వేహ్యనుసృతా మోహా త్పార్థివాస్సహ మంత్రిభిః॥ దుర్యోధనునివాద మన్యాయ్యమైనను అదియే రాజుల కందరకు రుచించినది; గాన నీరాజవర్గము కాలపక్వమై యున్నదని తలంచుచున్నానని మనవి జేసెను. అటులనే యధర్మపక్షమునకు శాస్త్రజ్ఞులు దోడ్పడుట కాలమహిమ కాని వేరొండు కాదు. ఈయుపన్యాసములోని ముఖ్యాంశములకు సమాధానములం బ్రకటింపనియెడల శాస్త్రజ్ఞానము లేనిశిష్టులకు వీరివాదము శాస్త్రసమ్మతమే మోయని భ్రాంతికలుగును. కాన నాతోఁచినకొలది సమాధానములను వ్రాయుచున్నవాడను. ఈ శాస్త్రులుగారు ఇప్పటిపంచములు స్మృతులలో నిషేధింపబడిన చండా

లు రేయని చెప్పుటకు సాధ్యము కాదు. కనుక ఆస్మృతివచనబలముచే బంచము లస్పృశ్యులని చెప్పుటపాడి కాదు. అని వ్రాసిరి. ఇది సరి కాదు. శ్లో॥ శూద్రాదాయోగవః క్షత్తా చండాల శ్చాధమో నృణాం। వైశ్య రాజన్యవిప్రాసు జాయంతే వర్ణసంకరాః॥ అనుమనుస్మృతివలనను "బ్రాహ్మణ్యాంక్షత్రియా త్సూతో వైశ్యాద్వైదేహక స్తథా। శూద్రాజ్జాతస్తు చండాల స్సర్వకర్మబహిష్కృతః।" అనుయాజ్ఞ్యవల్క్యస్మృతివలనను శూద్రునివలన బ్రాహ్మణస్త్రీయందు బుట్టినవాడు చండాలుడనియు అతడు సర్వకర్మబహిష్కృతు డనియు స్పష్టపడినది. ఇప్పటికిని అన్ని దేశములందునను పంచములు చండాలురనియే వాడబడుచున్నారు. శ్లో॥ చండాలశ్వపచానాంతు బహిర్గ్రామాత్ప్రతిశ్రయః। అపపాత్రాశ్చ కర్తవ్యాః అను మనుస్మృతి వచనప్రకారము గ్రామములకు వెలుపల పల్లెలలో నివసించుటయు "యత్రిలోహాదిపాత్రే తైర్భుక్తంతత్సంస్కృత్యాపి న వ్యవహర్తవ్యం" వారలు భుజించిన లోహాదిపాత్రము శుద్ధిచేసియైన నుపయోగించ కూడదని కుల్లూకభట్టు వ్రాసినవిధమున అపపాత్రతయు ఈపంచములందు గనుపట్టుచున్నది, ఇటులనే ధర్మశాస్త్రమందు చెప్పబడిన "వాసాంసి మృతచేలాని" ఇత్యాదిలక్షణాంతరములును కనుపట్టుచున్నయవి. ఇటులుండ వీరాచండాలురు కారనుట యుక్తముగాదు. "శృంగిత్వేసతి సాస్నావత్త్వం గోర్లక్షణం" అని చెప్పబడినది. అనగా కొమ్ములు గంగడోలు గలిగియుండుట గోవుకు గుఱుతని దీనియర్థము. ఇట్టి లక్షణములు ఒక పశువునందు గనుపట్టినపుడు దానిని గోవు అని గ్రహించవచ్చును. అటులనే బహిర్గ్రామ ప్రతిశ్రయాది లక్షణములు గలవారలు చండాలు రనుటకు సంశయములేదు.

బ్రాహ్మణస్త్రీల వ్యభిచారప్రాబల్యముచేతనే బ్రాహ్మణులకంటె ననేకమడుంగులు సంఖ్యలో నధికమైన పంచమజాతి యేర్పడినదని చెప్ప

సాహసించుట మనప్రాచీనకులస్థుల నవమానించుటయే యగునని యీ సభాధ్యక్షులు వ్రాసిరి.

ఇందుకు సమాధానము.

బ్రాహ్మణస్త్రీలయందు గొందరు శూద్రులవలన గలిగిన స్త్రీపురుషులు పరస్పరసంబంధముచే బహుసంతానవంతులు కావచ్చును. వారి వారిసంతానము బహువిస్తీర్ణము గావచ్చును. ప్రా॥ చిరాయుస్సుకృతీ గతాయుః- అనులోకోక్తిని విని యుండమా ? ప్రతిచండాలుడును ప్రతి చండాలస్త్రీయును బ్రాహ్మణస్త్రీయందు, శూద్రునకు పుట్టినవారలే యయియుండ నవసరములేదు. "సవర్ణేభ్య స్సవర్ణాసు జాయంతేహి సజాతయః" అను సామాన్యసూత్రప్రకారము తలిదండ్రులనుబోలి చండాలురే వారలకు జన్మించుచున్నారు. ధర్మశాస్త్రములందు చండాలునివలన పాండుసోపాకుడనియు, సోపాకుడనియు, ఇట్టిజాతిభేదములెన్నియో యేర్పడినట్లు చెప్పబడియున్నది. వారందరును నిప్పుడుచండాలురుగనే పరిగణింపబడుచున్నారు. పురుషసగోత్రయగు స్త్రీయందు పుట్టినవాడు చండాలుడనియు స్మృతిగలదు. ప్రపంచమున బ్రాహ్మణసంఖ్యకంటె శూద్రసంఖ్య హెచ్చుగలదు. శూద్రులకంటె పంచములు మితసంఖ్యాకులు. వీనికి కారణములు పురుషబుద్ధ్యగోచరములు. ఒక్కొక్క దేశకాలస్థితినిబట్టి ఒకజాతి విస్తీర్ణతగాంచును. మరియొకజాతిస్వల్పావశిష్టమగును. ఇది యొకవింతగాదు. కాన నిప్పటిపంచములు చండాలురనుటకు సందియ ముండదు.

ప్రస్తుతము వ్యవహారములోనున్న శూద్రులు నిరవసితశూద్రులు. సంకరులు కారు. ఇది ఒకస్వతంత్రజాతి అని యీయధ్యక్షులు వ్రాసిరి.

ఇది సరికాదు.

"శూద్రాణా మనిరవసితానాం ॥ అ౨॥పా౪॥౧౦ అనుపాణిని సూత్రమందు శూద్రులు నిరవసితులనియు అనిరవసితులనియు రెండు

తేజగుల నున్నట్లు జెప్పబడినది. ఎవరు భుజించినపాత్రము "భస్మనా శుధ్యతే కాంశ్యం" ఇత్యాదిస్మృత్యుక్తసంస్కారముచేతగూడ శుద్ధము కాదో అట్టివారలు నిరవసితులనియు, ఎవరిపాత్రము శుద్ధమగునో వారు అనిరవసితులనియు జెప్పబడినది. అనిరవసితశూద్రవాచకశబ్దము లకు సమాహారద్వంద్వమువచ్చునని "తక్షాయస్కారం" అని ఉదాహరణమీయబడినది. ఈతక్షయనగా రథకారుడు. తక్షాతునర్ధకి స్త్వష్టారథ కారశ్చకాష్ఠతట్ అని అమరము. మాహిష్యేణ కరణ్యాంతు రథకారః ప్రజాయతే అను శాస్త్రప్రకారము అతడు సంకీర్ణసంకరుడు. అయి నను శూద్రుడుగా పరిగణింపబడెను. బహిష్కృతశూద్రులకు చండాల మృతపాః అని ఉదాహరణ మీయబడెను. వారును సంకరులే. వారి యందును శూద్రపదము వాడబడెను. ఇది యంతయు విచారింపగా శూద్రశబ్దః త్రైవర్ణికేతరమనుష్యపరః నతు శూద్రత్వజాతిపరః అని రవసితానా మితినిషేధాత్ అని తత్త్వబోధినీకారులు వ్రాసినప్రకారము ఈసూత్రములోని శూద్రశబ్దము త్రైవర్ణికేతరమనుష్యపరము గాని శూద్రజాతివాచకము కాదు. కావున పంచములు జాతిశూద్రులలో జేరినవారలని యెంచుట ప్రమాదము. అపసిద్ధాంతము. వీరు సంకరు లనుటయే సిద్ధాంతము.

నిషాదునకు కర్మాధికారము గలదని వేదమందు జెప్పబడినది. నిషాదు డనగా పంచముడు. కావున పంచమునకు వైదికకర్మాధికారము గలదు. అని వీరు వ్రాసిరి; ఇది సరికాదు.

"బ్రాహ్మణాద్వైశ్యకన్యాయా మంబష్ఠోనామ జాయతే, నిషాద శ్శూద్రకన్యాయాం యః పారవ ఉచ్యతే" అనిమనుస్మృతి ప్రకారము బ్రాహ్మణునకు శూద్రకన్యయందు బుట్టినవాడు నిషాదుడని చెప్ప బడెను. "మత్స్యఘాతో నిషాదానాం" అని ఇట్టి నిషాదులకు మత్స్య బంధనము జీవనోపాయము. "తత్రరాజాగుహోనామ రామస్యాత్మసమ.

స్సఖా నిషాదజాత్యో బలవాన్ స్థపతిశ్చేతి విశ్రుతః అని రామాయణ మందు చెప్పబడినగుహుడు ఈజాతివాడు. నావికవ్యాపారముకూడ వీరికి జీవనోపాయము. ఇట్టినిషాదునకు "ఏతయా నిషాదస్థపతిం యాజయేత్" అనుశ్రుతి ఒకయిష్టియం దధికారముగలదని వచించెను. నిషాద శబ్దమునకు చండాలుడనికూడ నర్థముగలదు. సంస్కృతభాషయందు ఒకశబ్దమునకు నానార్థములుండుట గనియున్నారము. హరిశబ్దమునకు కోతియనియు విష్ణుడనియు అర్థముగలదు. నిషాదునకు యాగాధికారము కలదన్నంతమాత్రమున చండాలురకు యాగాధికారము కలదని చెప్పుట సాహసము. చండాలుడు సర్వకర్మబహిష్కృతుడని చెప్పబడియున్నది. చండాలపదమునకు పర్యాయపదములగు కొన్నిశబ్దములే చండాలుడు స్పర్శానర్హుడని చాటుచున్నవి. చండాలప్లవమాతంగదివాకీర్తిజనంగమాః నిషాదశ్వపచాంతేవాసి చండాలపుల్కసాః॥ అని అమరము. మాతంగశబ్దము మాం తంగతి నగచ్ఛతి గ్రామమధ్య మితి మాతంగః తగిగతౌ. గ్రామమధ్యము పొందనివాడు. అంతే, గ్రామాంతే, వసతీతి అంతేవాసీ గ్రామముకడపటనుండువాడు. పులంతీతిపులాః మహాంతః తాన్ స్పర్శేన కస్తే శాతయతీతి పుల్కసః పులమహత్త్వే, కస గతి శాతనయోః పెద్దలను స్పర్శచే చెరుచువాడు. ఆర్యులారా! ఇట్లు బౌద్ధుడగు అమరునిచే చండాలపదమునకు పర్యాయపదములుగా వాడబడిన మాతంగ అంతేవాసి, పుల్కసశబ్దములు చండాలు రస్పృశ్యులని చెప్పుచుండగా మహర్షివంశ్యులును విద్వాంసులునగు బ్రాహ్మణులు చండాల స్పర్శముకూడునని చెప్పుట కలిదోషముగాదా? ఇందుకు సంశయమేల? పాణినిమహర్షివలెనే అమరసింహుడును శూద్రపదమును త్రైవర్ణికేతర విషయముగా గ్రహించి శూద్రవర్గమందే చండాలాదినామముల గూర్చినాడు. తలిదండ్రులు భిన్నజాతులైనప్పుడు పూర్వయుగములందు కొందరు తండ్రిజాతిని పొందినట్లును, మఱికొందరు తల్లిజాతిని పొంది

నట్టునుకలదు. ఇదిఅంతయు అనులోమసంకరవిషయము. అనగా తండ్రి కులము హెచ్చు, తల్లికులము తగ్గు అయినప్పుడు దేవయానకు శాప వశమున క్షత్రియవివాహము ఘటించినది. ఇదిగాక వెనుకటియుగముల లోనివారలు తపోవంతులగుటచే సామాన్యనియమములనుల్లంఘించి యా యాస్థితికివచ్చిరి. వారినిమన ముదాహరణముగా తీసికొనుట పాడిగాదు. మనము అట్టివారితో సామ్యము నభిలషించి చండాలురు తల్లిజాతినిగాని తండ్రిజాతినిగాని పొందుదురనియెంచుటతప్పు. ఇట్టిపాపాత్ములు వేరుజాతి గలవారనియే స్మృతులు నిరూపించుచున్నవి.

స్మృతిప్రామాణ్యము.

జైమినిసూత్రములు, "ధర్మస్యశబ్దమూలత్వా దశబ్దమన పేక్షం స్యాత్ అపివా కర్తృసామాన్యాత్ప్రమాణమనుమానంస్యాత్" ధర్మము వేదప్రమాణము గనుక స్మృతులు ధర్మమునందు ప్రమాణములుగావని పూర్వపక్షము. వేదోక్తధర్మాచరణము చేయువారే స్మృతులరచించిరి. కనుక స్మృతులకు మూలభూతములగు శ్రుతులు గలవని యూహించి స్మృతులను ప్రమాణములుగ గ్రహింపవగునని సిద్ధాంతము. "విరోధే త్వనపేక్షంస్యాదసతి హ్యనుమానం హేతుదర్శనాచ్చ" స్మృతులకు మూలభూతములగు శ్రుతులు గలవని యూహించుటకు రెండు ప్రతి బంధకములు. మొదటిది ప్రత్యక్షశ్రుతి విరుద్ధముగా నున్నయెడల అటుల నూహింపగూడదు. రెండవది స్మృతికారుడు రాగముచే గాని ద్వేషముచే గాని ఆవిషయమును చెప్పినట్లు మనమూహించుట కవకాశ మున్నయెడల ఆస్మృతివచనము తనకు సరియైన వేదవాక్యమున్నట్లు చూప జాలక యప్రమాణమగును. ఈ మీమాంసాసూత్రమువలన చండా లురు గ్రామములలో నివసింపగూడదనియు, వారు త్రైవర్ణికుల స్పృశింప గూడదనియు, వారు సర్వకర్మబహిష్కృతులనియు, జెప్పెడి స్మృతి

వచనములు చండాలురపై ద్వేషము పురస్కరించుకొని రచింపబడినట్లు ఊహించుట కవకాశముగలదు. కాన అయ్యవి ప్రమాణములు గావు. కాన చండాలస్పర్శము దోషావహితము కాదని వీరుపపాదించిరి. ఇది సరికాదు. ఇందుకు సమాధానము-బృహదారణ్య తృతీయాధ్యాయమున " తస్మాన్నజనమియాన్నాంతమియాన్నేత్పాప్మాన మన్వవాయానీతి తస్మాత్ " అంత్యులు పాపాత్ములగుటవలన జనం, అంత్యజనమును అనగా కడజాతివారిని నేయాత్, పొందగూడదు. దర్శనసంభాషణాదులతో కలిసికొనగూడదు. అంతం, చండాల నివాసస్థానమును, అనగా చండాలవాటికను నేయాత్, పొందగూడదు, దర్శనసంభాషణాదులతో కలిసికొనగూడదు. పాప్మానం=పాపమును, అన్వవాయానీతి= పొందుదునని, నేత్ భయపడవలసినది అని చెప్పబడియున్నది. అనగా పంచములతో దర్శనసంభాషణాది సంసర్గమును జరిపినను చండాలవాటికలోనికి వెళ్ళినను పాపము ఘటించును. గాన పాపమునకు వెరచి యట్టి సంసర్గమును చేయగూడదని తాత్పర్యము.

శ్రీశంకర భాష్యము: తస్మాత్తమంత్యం జనం నేయాత్ నగచ్ఛేత్, సంభాషణదర్శనాదిభి ర్నసంస్పృజేత్ తత్సంసర్గే పాప్మనా సంసర్గః కృతస్స్యాత్ పాప్మాశ్రయోహిసః తజ్జననివాసం చాంతం దిగంతశబ్దవాచ్యం నేయాజ్జనశూన్యమపి జనమపి తద్దేశవియుక్త మిత్యభిప్రాయః. నేదితి పరిభయార్థేనిపాతః ఇత్థంజనసంసర్గే పాప్మానం మృత్యు మన్వవాయానీతి అనుగచ్ఛేయ మిత్యేవంభీతో జన మంతం నేయాదితి పూర్వేణ సంబంధః "ఈరీతిని బృహదారణ్యకశ్రుతి చెప్పుచున్నది. ఇట్టి చండాలస్పర్శన దర్శనాది నిషేధస్మృతులు ద్వేషమూలకములని యూహించుట కేవలాసంగతము. ఇటులనే ఉచ్ఛృంఖలముగ నూహింపదలచితిరే

పరిత్యాబ్దిక మాసికోనమాసికాదులు స్వాద్వన్నభోజనాభిలాషముచే నిర్మింపబడినవి. రాగమూలకములు గనుక శ్రాద్ధములు పెట్టనవసరము లేదు. జీవనార్థములగు యాజనాధ్యాపనప్రతిగ్రహములు రాగమూలకములుగాన బ్రాహ్మణులే యాజనాదుల నాచరింపవలెనను నియమము లేదు. అన్యునకుస్వదారసంగమసౌఖ్యము ఘటింపగూడదను ద్వేషముచే ప్రవర్తించినదిగాన పరదారగమననిషేధము పాటింపగూడదని ఈవిధమున హేతుదర్శనాచ్చ అనుసూత్రమును సమన్వయము చేయునెడల " అగ్నిహోత్రంత్రయీ తంత్రం త్రిదండం భస్మగుంఠనం, ప్రజ్ఞాపౌరుషనిస్స్వానాం జీవోజల్పతిజీవికాం " అగ్నిహోత్రములు వేదములు సన్న్యాసము భస్మధారణము ప్రజ్ఞాపౌరుషహీనులు జీవనార్థము కల్పించుకొనిరనియు, "అష్టకా పితృదైవత్యమిత్యయం ప్రసృతోజనః అన్నస్యోపద్రవంపశ్య మృతోహి కిమశిష్యతి " అష్టకాశ్రాద్ధములు పితృప్రీతికరములని చెప్పెదరు. ఇది అంతయు నసత్యము. చనిపోయినవాఁడీయన్నమును భుజించునా? "యదిభుక్తమిహాన్యేన దేహమన్యస్యగచ్ఛతి, దద్యాత్ప్రవసతశ్శ్రాద్ధం నత త్పథ్యశనంభవేత్ " ఒకడు భుజించిన యన్నము మరియొకనికిఁ జెందునెడలఁ బ్రవాసమునకుఁ బోయిన బంధువునకు శ్రాద్ధము పెట్టినఁ జాలును. బత్తె మవసరములేదు. అనియు, చెప్పెడి చార్వాకునకును మనకును తారతమ్యమే లేకపోవలసివచ్చును. " మూలచ్ఛేదీ తవ పాండిత్యప్రకర్షః " అన్నట్లు మనమీమాంసాపాండిత్యము ధర్మోన్మూలనమునకే హేతువగును. ప్రత్యక్షబృహదారణ్యకశ్రుతిమూలకములగు చండాలస్పర్శనాదినిషేధస్మృతులు హేతుదర్శనాచ్చ అనుసూత్రమునకు విషయములు కావు. రాగద్వేషమూలకములునుగావు.

(సశేషము)

శ్లో॥ సౌరాశ్చ గాణపత్యాశ్చ శైవా శ్శాక్తాశ్చ। వైష్ణవాః సర్వేషా
మపి సేవ్యేయం యతో దేవా స్స్వశక్తయః॥ ౫౭॥ ౧౩ శ్లో॥ బ్రాహ్మ
ణాద్యాశ్చ యేవర్ణా స్త్రియశ్చాశ్రమిణ స్తథా సకామాశ్చాపి నిష్కా
మాః పాతవ్యాస్తైః కథామృతం ॥ ౫౮ ॥ ౪౧ శ్లో॥ కథాశ్రవణనిష్ఠా
నాం వక్ష్యామి నియమం ద్విజాః బ్రహ్మవిష్ణుమహేశానాం మధ్యే యే
భేదదర్శినః దేవీభక్తివిహీనా యే పాషండా హి సర్వశః ఖలాః॥ ౬౨॥
గాయత్ర్యాత్వథవాహారే మాసాయసేనసంసర్గపా యతో భాగవతం త్వేత
ద్గాయత్రీమయమీరితం॥ ౭౨॥ మంత్రాణాంచైవ సావిత్రీ పాపనాశో
హరి స్మృతిః కుసుమానతాం యథాభూమిః దేవతానాం యథాశివః అష్టా
దశపురాణానాం దేవీభాగవతం తథా ॥ ౭౫ ॥ పురాణానాంతు సర్వే
షాం శ్రవణా ద్యత్ఫలం లభేత్ తస్మాచ్ఛతగుణం పుణ్యం దేవీభాగవతా
ల్లభేత్ ॥ ౯౦ ॥ రాజనితు ప్రభయే ప్రాప్తే మహామారీభయే తథా మృర్భిక్షే
రాష్ట్రభంగే చ తచ్ఛాంత్యై శ్రుణుయాదిదం ॥ ౯౧ ॥ భూతప్రేతవినా
శాయ రాజ్యలాభాయ శత్రుతః పుత్రలాభాయ శృణుయా ద్దేవీభాగ
వతం ద్విజాః ॥ ౯౪॥ నగాయత్ర్యాః పరో ధర్మో న గాయత్ర్యాః పరంతపః
నగాయత్ర్యాస్సమో దేవో నగాయత్ర్యాః పరో మనుః ॥ గాతారంత్రా
యతేయస్మా ద్గాయత్రీ తేన సోచ్యతే సాత్ర భాగవతే దేవీ సరహస్యా
ప్రతిష్ఠితా॥ అతో భాగవతాస్యాస్య దేవ్యాః ప్రీతికరస్య చ మహాంత్యపి
పురాణాని కలాంనార్హంతి షోడశీం ॥ శ్రీమద్భాగవతం పురాణ మమ
లం యద్బ్రాహ్మణానాం ధనం ధర్మో ధర్మసుతేన యస్యగదితో నారా
యణేనామలః గాయత్ర్యాశ్చ రహస్యమత్ర చ మణిద్వీపేచ సంవర్ణిత
శ్రీదేవ్యా హిమభూభృతే భగవతీ గీతాచ గీతాస్వయం॥ తస్మాన్నాస్య
పురాణస్య లోకేన్యత్సదృశం పరం। అత స్సదైవసంసేవ్యం దేవీభాగవ
తం ద్విజాః॥౯౯॥ యస్యాః ప్రభావమఖిలం నహి వేద ధాతా నో నా హరి
ర్నగిరిశో నహిచాప్యనంతః అంశాంశకా అపి చ తే కిముతాన్యదేవా

స్తస్యై నమోస్తు సతతం జగదంబికాయై ॥ ౧౦౦ ॥ యత్పాదపంకజరజస్సమవాప్య విశ్వం బ్రహ్మాసృజత్యనుదినంచ బిభర్తి విష్ణుః రుద్రశ్చ సంహరతి నేతరథాసమర్థా స్తస్యై నమోస్తు సతతం జగదంబికాయై॥ బ్రహ్మేశాచ్యుత శక్రాద్యైర్మహర్షిభిరుపాసితా జగతాం శ్రేయసేసాస్తు మణిద్వీపాధిదేవతా ॥

అయ్యా ! ఈ శ్రీమద్దేవీభాగవతప్రమాణములనుబట్టిచూడఁగా విష్ణుభాగవతశాస్త్రమునకును దేవీభాగవత మహాపురాణమునకును హస్తిమశకాంతరమున్నట్లు స్పష్టమగుచున్నది. పైశ్లోకముల యభిప్రాయమును గొంచెము శ్రద్ధాళువులై సావధానముగాఁ దిలకించుదురుగాక. ఈభాగవతమాహాత్మ్యములో వెల్లడింపఁబడినభక్తి యెంత సొగసుగనున్నదో గ్రంథద్రష్టలు గ్రహించుదురుగాక. యావచ్ఛ్లోకాభిప్రాయసారాంశ మేమనఁగా నద్వైతమతస్థులకే యీ గ్రంథము ముఖ్యముగాఁ గంఠమాలికగా ధరింపఁదగినది. వారు ప్రత్యహము పఠించుట కగ్రగణ్యమైయున్నది. ఇందున కుదాహరణము. బ్రహ్మకైవర్తపురాణము ప్రకృతిఖండము నారదనారాయణసంవాదము ౬౪ అ॥ ౬॥ ౭॥ శ్లో॥ భక్త్యాచపూజయామాస విధిపూర్వంచనారద గణేశంచ దినేశంచ వహ్నిం విష్ణుం శివం శివాం । దేవషట్కంచ సంపూజ్య నమస్కృత్య ద్విచక్షణః । తదా ధ్యాయే న్మహాదేవీం జ్ఞానేనానేనభక్తితః॥ దేవీపూజ అద్వైతముకానిచోఁ బంచాయతనపూరితముగా నెందుకొఱకుఁ జెప్పనో మీరే గ్రహింపుఁడు. దేవీభాగవతమందే తృ॥ స్కం॥ దేవ్యువాచ॥ ౭౦ శ్లో॥ దృశ్యంచనిర్గుణంలోకే నభూతంనభవిష్యతి । నిర్గుణఃపరమాత్మాసౌ నతుదృశ్యః కదాచన॥ ౭౧ ॥ సగుణా నిర్గుణాచాహం సమయే శంకరోత్తమ సదాహం కారణంశంభో నచకార్యంకదాచన॥ సగుణా కారణత్వాద్వై నిర్గుణా పురుషాంతికే పరమాత్మా పుమాన్సాక్షీ నకార్యం నచకారణం॥ ఏవం సముద్భవశ్శంభో నశ్వేషామాదిసంభవే॥ అయ్యా ! జగన్మాత యెట్లుల బోధించుచున్నదో పరబ్రహ్మప్రతిపాదన మెట్లుఁ జేయుచున్నదో పరికింపుఁడు. లోకమం దంతటను దృశ్యమగువస్తువులు

త్రిగుణములలో నొకానొకగుణము నాశ్రయించియే నిలిచియున్నదని యు నొకపరమాత్ముఁడే నిర్గుణుఁడై నిరాకారుఁడై యున్నవాఁడనియు సృష్టిపరిసమాప్తికాలమందు శక్తికూడ నిర్గుణపరమాత్మయందు నిలిచి యుండి సృష్టికాలమందు గుణములతో వర్తిలుననియు నీజగత్తున కాయము కారణమనియుఁ బరమపురుషుఁడు కార్యకారణము లుభయ మును గాక బహిర్వ్యాప్తుఁడై యున్నవాఁడనియు స్పష్టమగుచున్నది. ఆయన నిరాకార నిరంజనుఁడై కార్యకారణముల కంటనివాఁడై మహా నందముచే సాక్షిభూతుఁడై యున్నవాఁడు. జగత్తునకుఁ గారణ భూతురాలు శక్తి.

దృశ్యాదృశ్య చేతనాచేతనపదార్థజాత మంతయు మాయాక ల్పితము. కావున నోయద్వైతమహాశయులారా! పరబ్రహ్మయుతమైన శక్తియే యుపాసనకుఁ బ్రముఖ్యమై వర్తిలుచున్నది. ఇదియంతయు వి చారింపఁగా జగత్తునకుఁ గారణరూపకమైన యాబ్రహ్మశక్తియే కార్య రూపకమైన మాయతోవచ్చి త్రిమూర్తులకుఁ బరబ్రహ్మతత్వమును బోధించినటుల స్పష్టమగుచున్నది. బ్రహ్మశక్తి బ్రహ్మతేజస్సు బ్రహ్మ సత్త యని యిటుల నెన్నియోవిధములఁ బేర్కొనఁబడిన యాబ్రహ్మ విద్య తనచే సృష్టీకరింపఁబడిన మాయతోఁగూడుకొని ప్రకాశరూపక మైన తన్ను సాక్షిమాత్రుఁడైన పరమాత్మను వెల్లడింపఁజేసెనని విస్ప ష్టమగుచున్నదిగాన నెప్పుడైనను భక్తాపద్వినివారణకొఱకు శక్తిరావల యునేకాని పరబ్రహ్మవచ్చుటమాత్రము కేవల మసంగతము. ప్రగల్భ ప్రలాపము. ఇందునకు విష్ణుభాగవతకక్షీయులైన యగ్రహారాధ్యక్ష పుంగవాదులు "సరిసరి, ఇంతమాత్రమున మేమొప్పఁగలమా? దేవీభా గవతములో మణిద్వీపాధివాసినియైనశక్తి యెటులబ్రహ్మాదులకుబోధిం చెనో యటులనే విష్ణుభాగవతములో సాక్షాద్విష్ణువుకూడ బ్రహ్మతత్వ మును బోధింపలేదా?" యనియందురు గాఁబోలు. అదియు విమర్శింపఁ బోవుచున్నాము. (శ్రీ)భాగవతమున "జ్ఞానంపరమగుహ్యం మే యద్విజ్ఞా నసమన్వితం, సరహస్యం తదంగంచ గృహాణ గదితంమయా" యను

శ్లోకముచేత "నోయిబ్రహ్మదేవుఁడా! జ్ఞానస్వరూపమును సరహస్యమును
నైన తత్త్వమును శ్రద్ధతో విను" మని విష్ణువుబోధించినట్లు ఋజువగుగాఁ
డఁగానీయగ్రహారాధ్యక్షపుంగవు లిది విష్ణువు చెప్పలేదనియు ముందుగల
డవ శ్లోకమునుండి చెప్పఁబోవుచున్నాఁడనియు సెలవొసంగిరి. ఈశ్లోకము
న కాలవశ్లోకమును గొంచెము పరిశీలింపుఁడు. "యతస్సర్వం సమన్వితం ప
మేణాసమర్థినా. భవాన్ కల్పవికల్పేషు నవిముహ్యతి కర్హిచిత్." "ఓ
యిబ్రహ్మ! ఈతత్త్వమును మఱవక యేకాగ్రచిత్తుండవై భవదీయ క్ర
మున ధరియించితివేని నీవు సర్గాదికర్మంబులయందు మోహంబు
దకుండెదవు" అని విష్ణువు చెప్పినట్లు ఋజువగుచుండఁగా నీ రెండుశ్లోక
లు విష్ణుప్రోక్తములు కావఁటగాని మధ్యస్థిత చతుశ్శ్లోకము
మగునఁట. ఏమీ వీరిపక్షపాతవాదపాండిత్యము. ఈపురుష
జనావరుల గ్రహింతురు గాక. ఇ తనవాంత్రముచే వీరు సం

మధ్యస్థితశ్లోకాభిప్రాయము నుగనఁబఱచుచున్నారేమో. సరి-
విమర్శకుఁదీసికొందము. అయ్యా! చిత్తగింపుఁడు-విష్ణువు "ఓయి
నన్నుఁ బరబ్రహ్మనుగాఁ దెలియుఁగుము. సృష్టికంటెఁ బూర్వము
నుండనే మెలంగుదును. ఇపుడు ప్రకృతివిశేషమువల్ల స్థూలసూ
ద్యవస్థలనుఁబొంది భక్తులనుబ్రోవవచ్చితి" నని చెప్పెనఁట.-విచిత్
నిరాకారుఁడనియును నిరంజనుఁడనియుఁ బ్రసిద్ధిగాంచిన యీపరమపు
షుఁడే శక్తిసహితుఁడై వచ్చి మాటలాడెనఁట-ఏమీ యీయసందర్భ
ప్రలాపము ? నడచుటయు లేచుటయుఁ జెప్పుటయు వినోదములఁగనఁ
బఱచుటయు శక్తిజనితమైనధర్మములు కాని యన్యముకాదు. పృథివ్యాది
పంచభూతములును ద్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణములును దృశ్యమగు
పదార్థములన్నియును శక్తికల్పితములు కావునఁ బరమాత్మని • శక్తియే
సాకారమై చెప్పెననుట సమంజసము-పరబ్రహ్మ సాకారుఁడై చెప్పె
ననుట యసంగతము-లోకములో నైంద్రజాలికుఁడు తాను గూర్చుండి
తనకర్మయే సత్త్వమాంత్రమున ననేకవినోదములఁ గనఁబఱచుచుఁ దాన

చం దా యీ న ల సి న ప్ర ధా న పో ష కు లు.

౧ రాజా జెల్లపురపుల వెంకటరాఘవేంద్రరావు బహద్దరు జాగీరుదారుగారు, నవాబుపేట

౨ రాజాసింగుగారు, నెల్లుట్లవగైరా సంస్థానముల మానేజరు, నెల్లుట్ల

౩ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి స్వాములవారు

౪ శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు

౫ బాకరాజు పరాంకుశరావు దేశముఖుగారు, యాదవరము

పో ష కు లు

౧ బాలబుడ్డి రత్నారెడ్డిపటేలుగారు, న్యాలపోగుల

౨ లింగాల వెంకటరెడ్డి దేశముఖుగారు, కుందవరము

౩ నెల్లుట్ల నరసింహారావుగారు, జోనగాం

యార్లగడ్డ రంగనాయకులు నాయుడుగారు, కారంచేడు

జాగర్లమూడి కుప్పుస్వామినాయుడుగారు, కారంచేడు

అల్లాడి లక్ష్మణరావుగారు, కరణం, జంగపల్లి

రంగాచార్యులుగారు, ముక్త్యారు, దేశముఖు, మసీదుపల్లె,

బలసింగుగారు, మర్చెంటు, నాగవరము

కులపల్లి కృష్ణారెడ్డిగారు, కేశవాపురము

గీతము అమృతరావుగారు, మక్తేదారు, కోన్నె

లక్ష్మణసింగుగారు, జోనగాం

స హా యు లు

పటిర్వాల నారాయణరావుగారు, క్షీరసాగరము

నెల్లుట్ల నరసింహారావుగారు, చినమదూరు

నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, నెల్లుట్ల

రంగరాజు గోపాలకిషన్‌రావు దేశముఖుగారు, సాపురం

నారాయణరావుగారు, దాతారుపల్లె

తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల

మెదక్ కిషన్‌రావు దేశముఖుగారు, నల్లపల్లి

౮ నార్లసాటి వెంకటసుబ్బారావుగారు, నల్లపల్లి

౯ నరసింహస్వామివారు, యాదగిరి

౧౦ గీరకాయల రామారావుగారు, రాయగిరి

౧౧ భాస్కరరాయని వెంకట రామయ్యగారు, వంగపల్లి

౧౨ శివలెంక రామలింగయ్యగారు, డాక్టరు, హనుమకొండ

౧౩ పిల్లలమర్రి సోమయాజులుగారు, తహశీలుదారు, గురిజాల

౧౪ జానపాటి సుబ్రహ్మణ్యంగారు, ఆక్టింగు కరణం, పాపయపాలెము

౧౫ చిక్కరాజు మట్టపల్లి రావుగారు, కరణం, చెలకుర్తి

౧౬ జూలూరి వెంకటరత్నముగారు, వకీలు, గుంటూరు

౧౭ కప్పులూరి నరసింహారావుగారు, ఈలపోలు

౧౮ గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసుసబిన్‌స్పెక్టరు, ప్రత్తిపాడు

౧౯ పెద్దభట్ల వీరయ్యగారు, ప్లీడరు, బెజవాడ

౨౦ కావమాను హనుమయ్యగారు, నర్సారావుపేట

అభినవసరస్వతి

పత్రికాధిపతి:— జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది యొకమాసపత్రిక. ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనలును వ్యాసములును ప్రకటింపబడును. చందా సం॥ 1 కి రు 2-0-

ఈ కార్యస్థానమున వెలకు దొరకు పుస్తకములు.

1	అళ్వయాచార్యవిజయము	...	0	4	0
2	కరణీకోద్ధారిణి [వూర వీరభద్రకవి]	...	0	4	0
3	వాసంతికాపరిణయ నాటకము	...	0	4	
4	కంసవధ నాటకము	...	0		
5	చమత్కారమంజరి [సింహాద్రి వెంకటాచార్యులు]		0		
6	వియాసాత్మకీరగురుపరంపర	...	0		
7	నీతిగీతులు [సుమతిశతకమునకు సంస్కృతము]	...	0		
8	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము				
9	విగ్రహారాధన ఖండనఖండనము	..			
10	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము [పత్రికాధిపతి]	...			
11	రంగదోషము	...	0		
12	గురిగింజ	...	0		
13	పులిందావివాహము [పత్రికాధిపతి]	...	0		
14	వత్సలనీతిశతకము	...	0		
15	శివానందలహరి [తంగెడ రామకృష్ణకవి]	...	0		
16	లక్ష్మీవిలాసము [రాయసము వెంకటపతి]	...	0		
17	నర్సారావుపేట శతావధానము [తిరుపతివెంకటీయము]		0		
18	పశ్యంపశ్యం	...	0	2	
19	పశ్యశబ్దవిచారము	...	0	2	0
20	పురశ్చరణము	...	0	2	0
21	శంతనురాజచరిత్ర	...	0	14	0
22	వర్ణవ్యవస్థ	...	0	4	0
23	స్వర్ణకారవ్యవహారము	...	1	8	0
24	శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము	...	0	10	0
25	తిరుపతివెంకటేశ్వరతత్త్వము	...	0	1	0
26	సూతసంహిత-ఆంధ్రము	...	2	0	0
27	స్కాందమహాపురాణాంతర్గత నాగరఖండము	...	1	0	0

అభినవసరస్వతీ కార్యస్థానము,
జానపాడు, పిడుగురాళ్ళపోస్టు,
గుంటూరుజిల్లా.